RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:77 SUNDAY,AUGUST 16,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :77 ఆదివారం, ఆగష్టు 16, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం

2



- తెలంగాణలో సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం
- గోల్కొండలో జాతీయ జెండాను ఎగురవేసిన సీఎం రేవంత్ రెడ్డి
- ఆయుధం లేకుండా అహింసతో స్వాతంత్ర్యం సాధించామని వ్యాఖ్య
- దెబ్బతిన్న వ్యవస్థలను32 నెలల్లో గాడిలో పెట్టామని ప్రకటన
- తెలంగాణ తలసరి ఆదాయం దేశం కంటే 91 శాతం అధికమని వెల్లడి
- బలమైన ప్రజాస్వామిక భారత్ నిర్మాణానికి పిలుపు

## 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతాం

- 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని
- 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మారుస్తామని హామీ
- తొలిసారిగా ఎర్రకోట నుంచి 'వందేమాతరం' వినిపించడం చరిత్రాత్మకమని వ్యాఖ్య
- ఒకప్పుడు 'ఫ్రాజైల్ ఫైవ్'లో ఉన్న మనం, ఇప్పుడు వేగవంతమైన ఆర్థిక వ్యవస్థగా ఎదిగాం
- దేశంలోని వరద బాధితులకు యావత్ దేశం అండగా ఉంటుందని భరోసా

2



## అర్హులందరికీ రేషన్ కార్డులు..



**అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటన**
**ఇప్పటికే 16 లక్షల కొత్త కార్డులు జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ**

**తెలంగాణ పత్రిక :** రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసిందని, ఇది ఒక చారిత్రక ఘట్టమని అభివర్ణించారు. మిగతా2లో



## త్వరలోనే ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం

- ఫామ్‌హౌస్‌లో కాదు.. అసెంబ్లీలోకి రా.. కేసీఆర్‌కు రేవంత్ అసెంబ్లీ సవాల్
- రైతుల అంశంపై చర్చకు పిలుపు
- ఫామ్‌హౌస్‌లో ఉండి విమర్శలు వద్దన్న సీఎం
- బీఆర్ఎస్, బీజేపీపై విమర్శలు

**తెలంగాణ పత్రిక :** తెలంగాణలో 1.06 కోట్ల మందికి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అత్యాధునిక సెక్యూరిటీ ఫీచర్లతో వీటిని రూపొందించినట్లు పేర్కొన్నారు. దేశంలో సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. పేదలకు రూ.14,800 కోట్లతో ఉచితంగా సన్నబియ్యం ఇస్తున్నట్లు 2లో

## ప్రజల అవసరాలే పరమావధిగా పాలన సాగిస్తున్నాం



**తెలంగాణ పత్రిక :** తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ మిగతా2లో

## 'ఆయన చెప్పింది నిజమే'..



2

- అవినీతిపై రాజగోపాల్ రెడ్డి తీవ్ర ఆరోపణలు
- రూ.5 లక్షల ఇంటికి 500 నిబంధనలంటూ మండిపాటు
- భారీ దోపిడీ జరుగుతోందని ఆరోపణ
- రాజగోపాల్ మాటలతో ఏకీభవిస్తున్నానన్న కేటీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన తీవ్ర ఆరోపణలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు.

## నల్గొండ నా ఊపిరి.. అభివృద్ధే నా ధ్యేయం

**నల్గొండలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కోమటిరెడ్డి**

**తన శ్వాస ఉన్నంత వరకు జిల్లా ప్రజల కోసమే పనిచేస్తానన్న మంత్రి**

**జిల్లాలో నీటి కష్టాలు తీర్చే బాధ్యతను తాను తీసుకుంటానని వ్యాఖ్య**



**తెలంగాణ పత్రిక :**నల్గొండ జిల్లాను అభివృద్ధి పథంలో పయనింపజేసి, తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. మిగతా2లో

## నెలాఖరులోగా మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పూర్తి



**తెలంగాణ పత్రిక :** రాజీవ్ లింక్ కెనాల్‌కు గోదావరి జలాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విడుదల చేశారు. శనివారం అశ్వాపురం మండలం సీతారామ పంప్ హౌస్ వద్ద మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.. మోటార్ స్విచ్ ఆన్ చేశారు. ఈ మిగతా2లో



## బ్రిటీష్ కాలం నాటి కుట్రలు నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉంది

- చరిత్రను అర్థం చేసుకున్నవారే దేశ భవిష్యత్తును అద్భుతంగా నిర్మించగలరన్న కవిత
- బ్రిటీష్ వారి విధానాల వల్లే దేశంలో కుల వ్యవస్థ మరింత తీవ్రమైందని వ్యాఖ్య
- ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారని మండిపాటు

**తెలంగాణ పత్రిక :**ఆంగ్లేయుల పాలనలో జరిగిన దారుణాలు, సమాజాన్ని ముక్కలు చేయడానికి వారు అవలంబించిన 'విభజించి పాలించే' కుట్రల గురించి నేటి తరానికి పూర్తి స్థాయిలో తెలియాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత స్పష్టం చేశారు. మన చరిత్రను సరిగ్గా అర్థం చేసుకున్న వారు మాత్రమే దేశ భవిష్యత్తును మిగతా2లో

## భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుంది

- భారత్ ప్రగతిని ప్రశంసించిన పుతిన్
- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత్‌కు శుభాకాంక్షలు
- భారత్-రష్యా బంధం మరింత బలపడుతుందని వ్యాఖ్య
- ఐఎస్ఎస్ నుంచి రష్యా వ్యోమగాముల శుభాకాంక్షలు
- భారత్-రష్యా అంతరిక్ష బంధాన్ని గుర్తుచేసిన కికీనా



భారత్ సాధిస్తున్న ప్రగతిని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసించారు. ఆర్థిక, సామాజిక, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ అద్భుతమైన విజయాలు సాధిస్తోందని అన్నారు. 2

## ఆలయ గర్భగుడిలో మైనర్‌పై అఘాయిత్యం

- రామచంద్రాపురం ఆలయ గర్భగుడిలో బాలికపై లైంగిక దాడి ఆరోపణలు
- నిందితుడైన వృద్ధ పూజారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న స్థానికులు
- మైనర్ బాలికను రక్షించి, నిందితుడిపై కేసు నమోదు చేసిన పోలీసులు
- గతంలోనూ ఆలయంలో అసాంఘిక కార్యకలాపాలు జరిగాయని స్థానికుల ఆరోపణ
- ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్న రామచంద్రాపురం పోలీసులు



వివరాలు2లో



## రేషన్ కార్డులపై ప్రధాని మోదీ ఫోటో ముద్రించాల్సిందే

2

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో లేకపోవడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మిగతా2లో

# తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం

గోల్కొండ కోటలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ చరిత్రలోనే ఆయుధం లేని యుద్ధం భారత స్వాతంత్ర్య పోరాటమని అన్నారు. అహింసతోనూ విజయాన్ని సాధించవచ్చని మహాత్మాగాంధీ నిరూపించారని చెప్పారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు.స్వాతంత్ర్యం జీవనానికి ఆధారమని, దానికి వెల కట్టలేమని గాంధీజీ చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవం ద్వారా దేశంలోని వివిధ రంగాల అభివృద్ధికి గత ప్రభుత్వాలు కృషి చేశాయని అన్నారు. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛను అందించడంతో పాటు విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. తెలంగాణ భవిష్యత్తుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేసుకుని ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 32 నెలలు పూర్తయ్యాయని సీఎం తెలిపారు. దెబ్బతిన్న వ్యవస్థలను ఒక్కొక్కటిగా గాడిలో పెడుతున్నామని చెప్పారు. తమ సంక్షేమ పథకాలను కేవలం ఆర్థిక లెక్కలతో చూడటం లేదని స్పష్టం చేశారు. సంక్షేమంలో మానవీయత ఉందని, పేదల పట్ల బాధ్యత ఉందని అన్నారు. వారి జీవితాల్లో ఆనందం నింపాలన్న తపనతో కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఓట్ల కోసం లేదా మొక్కుబడిగా సంక్షేమాన్ని అమలు చేయడం లేదని స్పష్టం చేశారు. 32 నెలల్లో ప్రభుత్వం చేసిన కృషి ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం పెరగడం దీనికి ఉదాహరణగా పేర్కొన్నారు. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం 91 శాతం అధికంగా ఉందని చెప్పారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నది తమ ప్రభుత్వ నమ్మకమని తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకోవాలని, పరస్పర గౌరవం, దేశభక్తి విలువలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. అసమానతలు లేని, శాంతి, సౌభ్రాతృత్వాలతో కూడిన బలమైన ప్రజాస్వామిక భారతదేశాన్ని నిర్మించడమే సమరయోధులకు నిజమైన నివాళి అని అన్నారు. ప్రతి పౌరుడికి సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ అందేలా నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ కర్తవ్యనిష్ఠతో, అంకితభావంతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతాం..

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై నుంచి జాతినుద్దేశించి ప్రసంగించారు. దేశం సరికొత్త సంకల్పంతో ముందుకు సాగుతోందని చెబుతూ, 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ చారిత్రాత్మక రోజున స్వాతంత్ర్య సమరయోధులకు, విప్లవకారులకు, మహాత్మా గాంధీకి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. “ఇదొక చారిత్రాత్మక దినం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎర్రకోట ప్రాకారాల నుంచి ‘వందేమాతరం’ గీతం వినిపించడం ఇదే ప్రథమం. ఈ రోజు ప్రతి ఒక్కరి హృదయంలో వందేమాతరం ప్రతిధ్వనిస్తోంది. ప్రతి ఇంట్లో మువ్వన్నెల జెండా ఎగురుతోంది, ప్రతి మదిలోనూ త్రివర్ణ పతాకం నిలిచి ఉంది” అని అన్నారు. దేశ ఆర్థిక ప్రగతిని వివరిస్తూ.. “ఒకప్పుడు మనల్ని ‘ఫ్రాజైల్ ఫైవ్’ (అతి బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థలు) దేశాల్లో ఒకటిగా లెక్కించేవారు. కానీ, కేవలం 12 ఏళ్లలోనే ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. గడిచిన 12 ఏళ్లుగా ప్రతి ఒక్కరూ దేశాన్ని అభివృద్ధి పథంలో నిలపడానికి కృషి చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం భారత్ పెద్ద కలలే కన్నది, కానీ ఆశించిన వేగంతో ప్రగతి సాధించలేకపోయాం. ఈ రోజు భారత్ అపూర్వమైన వేగం, ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకెళతోంది. ఇప్పుడు 140 కోట్ల భారతీయుల సంకల్పాన్ని ఏ శక్తీ ఆపలేదు” అని మోదీ ఉద్ఘాటించారు. భవిష్యత్ లక్ష్యాలపై మాట్లాడుతూ.. “మన కలలు, సంకల్పాలు పెద్దవిగా ఉండాలి. అప్పుడే మన సామర్థ్యాలు ఉన్నత శిఖరాలకు చేరుతాయి. భారత్ సరికొత్త శిఖరాలను అధిరోహించడానికి పెద్ద కలలు కంటోంది. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందేలా నేను చూస్తాను. అత్యధిక జనాభా కలిగిన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారినప్పుడు, ప్రపంచం మనల్ని కచ్చితంగా భిన్నంగా చూస్తుంది” అని ప్రధాని పేర్కొన్నారు. ఇటీవల దేశంలోని కొన్ని ప్రాంతాల్లో సంభవించిన వరదలు, కొండచరియలు విరిగిపడటం వల్ల నష్టపోయిన కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలనని, వారికి యావత్ దేశం అండగా నిలుస్తుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు.

# త్వరలోనే ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం

పేదలకు రూ.14,800 కోట్లతో ఉచితంగా సన్నబియ్యం ఇస్తున్నట్లు సీఎం చెప్పుకొచ్చారు. శనివారం సంగారెడ్డిలో పర్యటించిన రేవంత్ రెడ్డి.. నెహ్రూ, రాజీవ్ గాంధీ విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ‘గత ప్రభుత్వ ం పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాకే ఇవ్వడం ప్రారంభించాం. రేషన్ విషయంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాం. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని ఎవరూ తినేవారు కాదు.. పైగా పక్కదారి పట్టేవి. పేదల ఆకలి తీర్చేదే ఈ స్మార్ట్ రేషన్ కార్డు. అసలు రేషన్ షాపులు తెచ్చిం దే కాంగ్రెస్. పేదలకు కూడు, గూడు, గుడ్డ ఉండా లని ఇందిరమ్మ ఆలోచన చేశారు. వారికి సంక్షేమం అందించడం మా బాధ్యత. బీఆర్ఎస్, బీజేపీ వేర్వేరు కాదు.. రెండూ ఒక్కటే. సన్నబియ్యం ఇవ్వాలని గతం లో ఎప్పుడైనా ఆలోచించారా?. రేషన్ కార్డు అనేది పేదల ఆత్మగౌరవం. వారికి ప్రతినెలా 6 కిలోల చొప్పు న సన్నబియ్యం ఇస్తున్నాం. దీని వల్లే మార్కెట్‌లో బియ్యం ధరలు తగ్గాయి. రైతులకు ఎవరేం చేశారో అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా?. పదేళ్లలో మీరేం చేశారో.. రెండున్నరేళ్లలో మేమేం చేశామో చర్చిద్దాం. అతి తక్కువ అప్పుల్లో తెలంగాణ రైతులు ఉన్నారని కేంద్రం చెబుతోంది. కేంద్రం చెప్పేది బీజేపీ నేతలకు కనిపించడం లేదా?. రైతులు పండించిన వడ్లకు రూ.90 వేల కోట్లు బదిలీ చేశాం. ఉచిత విద్యుత్ కోసం రూ.30 వేల కోట్లు ఖర్చు చేశాం. గత పాలకులు బతుకమ్మ చీరల్లోనూ కమీషన్లు నొక్కారు. గతంలో పాలపిట్ట చీరలు ఇచ్చాం.. ఈసారి చిలకపచ్చ చీరలు ఇస్తాం. ఆడబిడ్డలకు ఉచిత బస్సు కోసం రూ.11 వేల కోట్లు ఖర్చు చేశాం. ఆనాడు డబుల్ బెడ్‌రూమ్ అంటూ డబ్బా కొట్టారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు రాలేదు కానీ వారికి మాత్రం ఫామ్‌హౌస్‌లు వచ్చా యి. మేము 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తు న్నాం. తెలంగాణలో ఇందిరమ్మ ఇల్లు లేని ఊరేలేదు. కొత్తగా 2.5 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేశాం. అర్హులైన చేనేత, గీత కార్మికుల ందరికీ పెన్షన్లు ఇస్తాం. ఐదేళ్లపాటు మహిళలకు మంత్రి పదవి ఇవ్వని వారు నేడు మహిళల గురించి మాట్లా డుతున్నారు. కేసీఆర్ ఇంట్లో అందరికీ ఉద్యోగాలు వచ్చాయి. నిరుద్యోగులకు మాత్రం ఉద్యోగాలు రాలేదు. త్వరలోనే ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం. అగ్గిపెట్టె రావు, అఘోరా రావులు వస్తారు.. జాగ్రత్త. వీళ్లకు అగ్గిపెట్టెలు దొరకవు కానీ అమాయక యువతను మాత్రం బలిచేశారు. శవాలపై పెట్టుబ డులు పెట్టి అధికారంలోకి రావాలని చూస్తున్నారు. మాట ఇస్తే మట్టిలో కలిసే వరకు నిలబడి ఉంటా. ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేసేందుకు చిత్తశుద్ధితో ఉన్నాం. దుర్మార్గులు, దుష్టులు మాయమాటలతో వస్తారు. యువత అప్రమత్తంగా ఉండాలి. మాయమాటలను నమ్మొద్దు. బీఆర్ఎస్ వాళ్లు చేసిన అప్పులకు రూ.75 వేల కోట్ల వడ్డీ కడుతున్నాం. రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు నడిపిస్తున్నాం’ అని పేర్కొన్నారు.

# నల్గొండ నా ఊపిరి.. అభివృద్ధే నా ధ్యేయం

నల్గొండ జిల్లాను అభివృద్ధి పథంలో పయనింపజేసి, తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నల్గొండ నేల చూపిన త్యాగం, ఆత్మగౌరవం స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రతీకలని అభివర్ణించారు. తన శ్వాస ఉన్నంత వరకు జిల్లా ప్రజల ఆశలు, ఆకాంక్షల కోసమే పనిచేస్తానని చెప్పారు. జిల్లాలో సాగు, తాగునీటి కష్టాలను శాశ్వతంగా తీర్చే బాధ్యత తాను తీసుకుంటానని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమానికి పెద్దపీట వేస్తూ 5.35 లక్షల మంది రైతులకు రూ. 715 కోట్ల రైతు భరోసా, 1.99 లక్షల మంది పింఛనుదారులకు రూ. 51.28 కోట్లు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే 17,873 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి 4,360 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని, 2.56 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వివరించారు. నల్గొండ పట్టణంలో 24 గంటల మంచినీటి సరఫరా లక్ష్యంతో రూ. 83 కోట్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడమే కాకుండా, పట్టణాభివృద్ధి కోసం మరో రూ. 300 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు రూ. 20 కోట్లతో ఎన్ఏసీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని, అమరవీరుల త్యాగాల సాక్షిగా నల్గొండ జిల్లాను అన్ని రంగాల్లోనూ ప్రథమ స్థానంలో నిలబెడతానని హామీ ఇచ్చారు.

## ఎర్రకోటపై తొలిసారి పూర్తి ‘వందేమాతరం’..

భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఒక చారిత్రక, అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది. దేశ చరిత్రలో తొలిసారిగా ఎర్రకోటపై జరిగిన అధికారిక వేడుకల్లో జాతీయ గేయం ‘వందేమాతరం’ పూర్తి గీతాన్ని ఆలపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో, ఆర్మీ బ్యాండ్ వందేమాతరం గీతాన్ని వాయించగా, ఆ తర్వాత యథావిధిగా జాతీయ గీతం ‘జన గణ మన’ను ఆలపించారు. ఈ ఏడాది జాతీయ గేయానికి 150 ఏళ్లు పూర్తి కావడం ఈ సందర్భానికి మరింత ప్రాధాన్యాన్ని చేకూర్చింది. ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట బురుజుల నుంచి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వెంటనే, 1721 ఫీల్డ్ బ్యాటరీ (సెరిమోనియల్) ఆధ్వర్యంలో స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన 105 ఎంఎం లైట్ ఫీల్డ్ గన్స్‌తో 21 సార్లు గన్ సెల్యూట్ చేశారు. ఆ తర్వాత ఆర్మీ బ్యాండ్ ‘వందేమాతరం’ గీతాన్ని వాయించింది. అదే సమయంలో భారత వైమానిక దళానికి చెందిన రెండు ఎంఐ-17 హెలికాప్టర్లు వేదికపై పూలవర్షం కురిపించాయి. ఒక హెలికాప్టర్‌పై త్రివర్ణ పతాకం ఉండగా, మరో హెలికాప్టర్‌పై ‘వందేమాతరం’ అని రాసి ఉన్న పతాకం ఎగరడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. “స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎర్రకోటపై వందేమాతరం గీతాన్ని వాయించడం ఇదే తొలిసారి” అని ప్రధాని మోదీ తన ప్రసంగంలో స్పష్టం చేశారు. ఇటీవల జాతీయ గీతంతో సమానంగా వందేమాతరానికి చట్టపరమైన రక్షణ కల్పించిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ‘జాతీయ గౌరవ అవమానాల నివారణ (సవరణ) బిల్లు-2026’కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొద్ది రోజుల క్రితం ఆమోదముద్ర వేశారు. ఈ కొత్త చట్టం ప్రకారం వందేమాతరం గీతాలాపనను ఉద్దేశపూర్వకంగా అడ్డుకున్నా లేదా అవమానించినా జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉంటుంది. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రోజు జాతినుద్దేశించి రాష్ట్రపతి చేసిన ప్రసంగానికి ముందు, తర్వాత కూడా వందేమాతరం పూర్తి గీతాన్ని ప్రసారం చేయడం గమనార్హం.

## బ్రిటీష్ కాలం నాటి కుట్రలు నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉంది

ఆంగ్లేయుల పాలనలో జరిగిన దారుణాలు, సమాజాన్ని ముక్కలు చేయడానికి వారు అవలంబించిన ‘విభజించి పాలించే’ కుట్రల గురించి నేటి తరానికి పూర్తి స్థాయిలో తెలియాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత స్పష్టం చేశారు. మన చరిత్రను సరిగ్గా అర్థం చేసుకున్న వారు మాత్రమే దేశ భవిష్యత్తును అద్భుతంగా నిర్మించగలరని ఆమె అన్నారు.తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో కవిత పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రెండు ప్రపంచ యుద్ధాల్లో భారతీయ సైనికులను బలవంతంగా వాడుకుని వేలాదిమంది ప్రాణాలను బ్రిటీషర్లు బలితీసుకున్నారని మండిపడ్డారు. వారు తెచ్చిన విధానాల వల్లే దేశంలో కుల వ్యవస్థ మరింత తీవ్రతరమైందని, అడవుల్లో ప్రశాంతంగా జీవించే ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. బ్రిటీష్ పాలకులు దేశం విడిచి వెళ్లినా, వారి ఆలోచనా వైఖరి మాత్రం ఇంకా ఇక్కడే ఉండిపోవడం విచారకరమని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇంగ్లీష్ మాట్లాడేవారే గొప్ప అన్నట్లుగా చూస్తూ, మాతృభాష అయిన తెలుగు మాట్లాడేవారిని తక్కువ చేసి చూడడం ఆనాటి గులాంగిరీకి నిదర్శనమన్నారు. చర్మం రంగును బట్టి మన మధ్య వైషమ్యాలు సృష్టించిన ఆనాటి మైండ్‌సెట్‌ను వీడి, స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు..

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసిందని, ఇది ఒక చారిత్రక ఘట్టమని అభివర్ణించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. గతంలో ప్రజలకు నాణ్యత లేని దొడ్డు బియ్యాన్ని సరఫరా చేసేవారని, అయితే తమ ప్రభుత్వం రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించి సన్న బియ్యాన్ని సేకరిస్తోందని తెలిపారు. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో లేని విధంగా ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డు కేవలం ఆహార భద్రతకే కాకుండా, అది ఒక కుటుంబానికి ప్రభుత్వం కల్పించే గౌరవం, గుర్తింపు అని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో లేని ఎన్నో సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోందని, అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గానికి 3,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను పరిశీలించి, త్వరలోనే వారికి కూడా కార్డులు జారీ చేస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## నిరుపేదలకు రేషన్ కార్డుల్లో విప్లవాత్మక మార్పులు

వాటిని 2.80 కోట్లకు పెంచామని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు.. నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. దీ=ా పార్టీలోని నేతలు పదే పదే అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ, సుందిళ్ల నుంచి చుక్క నీరు తీసుకోకుండా దేశంలోనే ఎక్కువ ధాన్యాన్ని తెలంగాణలో పండించామన్నారు. వరి కొనుగోళ్లలో రూ.90 వేల కోట్లు.. రైతుల ఖాతాల్లో వేశామని అన్నారు. ఈరోజు సంగారెడ్డి చరిత్రలోనే కాదు, తెలంగాణ చరిత్రలోనే ప్రత్యేకమైన రోజుగా నిలిచిపోనుందన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిరుపేదలకు రేషన్ కార్డుల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని వెల్లడించారు. కొత్తగా 16 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు. దీ=ా హయాంలో రేషన్ కింద దొడ్డు బియ్యం ఇచ్చారని.. అప్పుడు ఆ బియ్యాన్ని ఎవరూ తినకుండా కిలో రూ.10కి అమ్ముకునే వారని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక సన్న వడ్లకి రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసి వాటినే పంపిణీ చేస్తున్నామని చెప్పారు. నాణ్యత ఉన్న సన్న బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ‘ఆయన చెప్పింది నిజమే’..

కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన తీవ్ర ఆరోపణలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. అభివృద్ధి పేరుతో కొందరు అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.లక్షల కోట్లు దోచుకుంటున్నారని రాజగోపాల్ చేసిన వ్యాఖ్యలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని కేటీఆర్ అన్నారు. పేదలకు ఇల్లు కట్టుకోవడానికి రూ.5-6 లక్షలు ఇవ్వాలంటే ప్రభుత్వం 500 నిబంధనలు పెడుతోందని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. అదే సమయంలో పెద్ద మొత్తంలో దోపిడీ జరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు. రాజగోపాల్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వంపై నేరుగా విమర్శలు చేశారు. అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని దోచుకుంటున్న వారిపై పోరాడతానని హెచ్చరించారు. తన సహనాన్ని చేతకానితనంగా భావించవద్దని అన్నారు. పేదల ఇళ్ల విషయంలో నిబంధనలు కఠినంగా పెడుతున్న ప్రభుత్వం భారీ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు వేల కోట్ల అవినీతికి పాల్పడుతున్నారన్న రాజగోపాల్ రెడ్డి మాటలు నిజమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలను సొంత పార్టీ ఎమ్మెల్యేలే చేస్తున్నారని చెప్పారు. తెలంగాణను రాహుల్ గాంధీ, ఏఐసీసీకి ఏటీఎంగా మార్చుకున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.

## నెలాఖరులోగా మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పూర్తి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగ్గా లేక పంటల సాగుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు.. సాగర్ ఆయకట్టుకు భరోసాగా మారిందన్నారు. మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నీళ్ల దగ్గర రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. రైతులు ఎవరూ కూడా దిగులు పడొద్దని.. మీ భూముల్లో పైప్‌లైన్ వేసిన మరలా పూడ్చి ఇస్తామని మంత్రి చెప్పారు. యధావిధిగా మళ్లీ వ్యవసాయం చేసుకోవచ్చని అన్నారు. పినపాకకి నీళ్లు ఇవ్వకుండా ఖమ్మంకి తీసుకెళ్లటం బాధగా ఉందన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎవరు ఎటువంటి రాజకీయాలు చేసినా నెలాఖరుకు మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుంది

భారత్ సాధిస్తున్న ప్రగతిని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసించారు. ఆర్థిక, సామాజిక, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ అద్భుతమైన విజయాలు సాధిస్తోందని అన్నారు. ప్రపంచ వేదికపై భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీకి పుతిన్ శుభాకాంక్షలు తెలిపారు. భారత్, రష్యా మధ్య సంబంధాలు ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాయని పుతిన్ చెప్పారు. ఐక్యరాజ్యసమితి, ఎస్‌సీఓ, బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికల్లో రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ భద్రత, స్థిరత్వానికి కూడా ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని అన్నారు. భారత్ అభివృద్ధి ప్రయాణానికి రష్యా అండగా ఉంటుందని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్ ముందుకు సాగుతున్న తీరును చూస్తే ప్రజల కలలన్నీ నెరవేరుతాయనే నమ్మకం ఉందన్నారు. రష్యా మద్దతు భవిష్యత్తులోనూ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## రేషన్ కార్డులపై ప్రధాని మోదీ ఫోటో ముద్రించాల్సిందే

నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. దేశంలో కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తోంది కేంద్ర ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. అలాంటప్పుడు రేషన్ కార్డులపై ప్రధాని మోదీ ఫోటో పెట్టకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోటోలు మాత్రమే ఎందుకు ముద్రిస్తున్నారని ప్రశ్నించారు. సొమ్ము ఒకరిది అయితే ప్రచారం మరొకరిదా అని మండిపడ్డారు. గతంలో కర్ణాటకలో కూడా భారీ ఖర్చుతో తయారు చేసిన స్మార్ట్ కార్డులు ప్రభుత్వం మారిన తర్వాత నిరుపయోగంగా మారాయని బండి సంజయ్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తాత్కాలిక రాజకీయం కోసం ప్రజాధనాన్ని వృథా చేస్తోందని దుయ్యబట్టారు. కేంద్ర నిధులతో ఉచిత బియ్యం పొందుతున్న లబ్ధిదారులకు నిజమైన సమాచారం తెలియాలని, తక్షణమే రేషన్ కార్డులపై ప్రధాని మోదీ ఫోటోను చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఉత్తమ ప్రిన్సిపాల్‌గా శ్రీలతకు అవార్డు

**- గురుకుల పాఠశాల అభివృద్ధికి విశేష కృషిం**

**-10వ తరగతిలో 100 శాతం ఫలితాలు**

**ఆత్మకూరు, ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక):**

దేవగిరిపట్నంలోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును స్వీకరించారు. గురుకుల పాఠశాల




అభివృద్ధికి ప్రిన్సిపాల్ శ్రీలత అహర్నిశలు కృషి చేయడంతో పాటు విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడంతో పాటు జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 100 శాతం ఫలితాలు సాధించడంలో ఆమె కృషి కీలకంగా నిలిచింది. ఈ సందర్భంగా ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు గ్రహీత శ్రీలతను మంత్రి సీతక్క ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, మైనారిటీ ప్రముఖులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఆమెను అభినందించారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్‌ఎమ్మెల్యే విజయరమణ రావు







**పెద్దపల్లి,ప్రతినిధి ఆగష్టు 15 ( తెలంగాణ పత్రిక )**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం రోజున స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావుస్థానిక నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(ఆగస్టు15):**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఇల్లందు మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జ్ బానోత్ హరిప్రియనాయక్ ఆదేశాల మేరకు నియోజకవర్గ భారతరాష్ట్రసమితి కార్యాలయం నందు జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఉద్యమ నాయకులు దేవిలాల్ నాయక్ జాతీయ జెండాను పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ...స్వాతంత్ర సమరయోధుల నిస్వార్ధ పోరాటస్ఫూర్తి నాటి నేతల దార్శనిక నాయకత్వం సకలజనుల త్యాగపూరిత భాగస్వామ్యమే భారత దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించాయాని 79స ంవత్సరాలు పూర్తి చేసుకుని 80వ స్వాతంత్ర్య దినోత్సవంలోకి అడుగు పెట్టడం సంతోషకర మన్నారు. భారత స్వాతం త్ర్య సమరాన్ని నిరాయుధ, శాంతియుత పద్ధతిలో మహాత్మాగాంధీ నడిపారని కొనియాడారు. అహింసా పద్ధతిలో నడిచిన దేశ స్వాతంత్ర్య పోరాట కార్యాచరణ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రసాధన కోసం సాగిన ఉద్యమంలో ఇమిడి ఉందని చెప్పుకొచ్చారు. స్వాతంత్ర్య భారతంలో ప్రత్యేకరాష్ట్రంగా నిలిచిన తెలంగాణ పదేళ్ల అనతికాలంలోనే ఆదర్శంగా నిలవడం గర్వంగా ఉందని అన్నారు. అమరుల త్యాగాలను గౌరవించుకుంటూ స్వాతంత్ర్య ఫలాలు చివరి గడపకు అందించి దేశసమగ్రాభివృద్ధికి దోహదం చేసిన నాడే దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మరింత ఇనుమడిస్తాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మండల మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, ఉద్యమ సీనియర్ నాయకులు హరిగోపాల్ శర్మ, మాజీ కౌన్సిలర్లు కటకం పద్మావతి, చీమల సుజాత, పట్టణ మహిళ మాజీ అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, మాజీ ఉపాధ్యక్షురాలు పింకీ లోదు, కడగండ్ల నారాయ ణమ్మ, నాయకులు పరుచూరి వెంకటేశ్వరరావు, సతీష్, రాయల శ్రీనివాస్, సామల రవితేజ, బాసాని రాములు, గరికపాటి సంజీవరావు, సిరిమల్లె రాజు, పట్టణ, మండల యువజన నాయకులు గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, నీలం రాజశేఖర్, ఎస్కె చాంద్ పాషా, నెమలి నిఖిల్, ధనాల వాసు, కొంటూ రవికాంత్, బిపిన్ నాయక్, మిర్జా బేగ్, యాకూబ్, బజారు సత్యనారాయణ, లాల్సింగ్, మసూద్ రబ్బు, లక్ష్మీనారాయణ, హనుమ, మల్సూర్, బాలు, దాస్యం ప్రేమ్ కుమార్, ఈర్ల శ్రీనివాస్, ఖాసిం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 15:**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని గణేష్‌నగర్‌లో శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ పతాకానికి వందనం చేసి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని, వారి త్యాగాలు, ధైర్యసాహసాలు భారత చరిత్రలో



చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. స్వేచ్ఛా భారతదేశంలో మనం అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం ఉందని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన నుంచి విముక్తి పొందడం మాత్రమే కాదని, దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, సామాజిక సమానత్వం, సోదరభావం, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం కులమతాలకు అతీతంగా భారతీయులంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, దుర్గారావు, లింగం యాదవ్, వెంకటేశ్ యాదవ్, నరసింహారెడ్డి, భాస్కర్ గౌడ్, గణేష్, యాదగిరి, మురళితో పాటు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పలు ప్రాంతాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 15:**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు బస్తీలు, ప్రాంతాల్లో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జే.కే. శేఖర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జగద్గిరిగుట్ట, బీజేపీ కార్యాలయం--బేరప్పనగర్, శివనగర్, ఆర్‌జీకే, అంజయ్యనగర్, గుట్ట బస్‌స్టాప్ తదితర ప్రాంతాల్లో



జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. యువత దేశభక్తి, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో సురేష్‌రెడ్డి, సిద్దిరాం రెడ్డి, యువ నాయకులు ఆర్థిక్ యాదవ్, జగన్ ముదిరాజ్, ముత్యాల తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దమ్మపేటలో మిన్నుముట్టిన దేశభక్తి: జనసేన ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తెలంగాణ పత్రిక దమ్మపేట, ఆగస్టు 15**

భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దమ్మపేట మండల కేంద్రంలోని జనసేన దిమ్మ వద్ద వేడుకలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ పర్యవేక్షణలో నాయకులు, కార్యకర్తలు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి ముక్తకంఠంతో జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ... మహనీయుల త్యాగాల పునాదులపైనే నేటి స్వేచ్ఛా భారత్ నిర్మితమైందని, స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన ప్రజాప్రతినిధులు, ప్రముఖ నాయకులు ముఖ్యభూమిక పోషించారు: సరిత (వార్డ్ మెంబర్) ముఖ్య నాయకులు: గోపిశెట్టి శ్యామ్, మల్ల శ్రీను, పోతిని మహేష్, చెన్నకేశవరావు, గుల్లా రాంబాబు, దాసరోజు రామారావు, రంజిత్, కొండపర్వ చిన్న ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలు, వీర మహిళలు "భారత్ మాతాకీ జై" అంటూ చేసిన దేశభక్తి నినాదాలతో దమ్మపేట వీధులు మారుమోగాయి. కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ తీపి పదార్థాలు పంపిణీ చేశారు.

## జగిత్యాల పాక్స్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**జగిత్యాల, ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక):**

80 వ భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల పాక్స్ సంఘ కార్యాలయ ఆవరణలో సంఘ అధ్యక్షుడు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఆరుముల్ల గంగారం నీలం లక్ష్మి నర్సయ్య తోట గంగరాజం కొక్కుల శంకరయ్య బేతి రాజవ్వ లక్ష్మారెడ్డి కంకణాల లింగయ్య సంఘ కార్యదర్శి గాజేంగి వేణు సిబ్బంది రాజేష్ నవీన్ మల్లేశం సుమన్ అజయ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్పి కార్యాలయంలో జెండా ఆవిష్కరణ వేడుకలు




**జగిత్యాల టౌన్, ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక):**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ జగిత్యాల జిల్లా కార్యాలయంలో సాయిని పాపన్న ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించరు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. ఈ వేడుకల్లో కోలాగని శ్రీనివాస్ గుమ్ముల శ్రీనివాస్ కోసగంటి జ్యోతి లక్ష్మి జలజ ఎర్ర రమేష్ గుడ్ల తిరుపతి వేణుగోపాల్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హబ్సీపూర్ లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

**జగిత్యాల, ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక):**

80 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు హబ్సీపూర్ గ్రామంలో సర్పంచ్ ఇండ్ల జమున రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పల్లవి స్కూల్ అంగన్వాడీ



టీచర్స్ పాఠశాల బాలబాలికలు పాలకవర్గం సభ్యులు ప్రజా ప్రతినిధులు ముస్కు దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 5వ వార్డులో ఘనంగా నిత్య జనగణమన



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగష్టు 15

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణంలోని స్థానిక 5వ వార్డులో నిర్వహించిన పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బోగ శ్రావణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ ఐక్యత, సమగ్రత మరియు అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.నిత్య జనగణమన కార్యక్రమం ద్వారా యువతలో జాతీయ భావాలను పెంపొందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో 49వ వార్డు కౌన్సిలర్ సిరిపురం శ్రీలత శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, మహిళలు,యువత తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఇల్లంతకుంట, ఆగస్టు 15 తెలంగాణ పత్రిక

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండా ఆవిష్కరణలు ఘనంగా జరిగాయి.మండల తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామకృష్ణ జాతీయ జెండా ఎగురవేశారు. వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ చైతన్య రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ ఊట్కూరి వెంకట రమణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మామిడి రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు, అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకొని భారత్ మాతా కీ జై జవాన్ జై కిసాన్ నినాదాలతో పట్టణ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ప్రాంతంలో వాణినికేతన్ హైస్కూల్ విద్యార్థులు దేశభక్తి గీతాలు, పాటలతో అందరినీ అలరించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఆత్మకూర్: ఆగస్టు 15, (తెలంగాణ పత్రిక):

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆత్మకూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వేచ్ఛ లభించిందన్నారు. దేశ సరిహద్దుల్లో ప్రాణాలను పణంగా పెట్టి దేశాన్ని కాపాడుతున్న సైనికుల సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పిలుపునిచ్చారు. యువత దేశ సేవ, సామాజిక సేవలో భాగస్వాములు కావాలని, "దేశమే ప్రథమం -- భారత్‌నే ప్రథమం" అనే సంకల్పంతో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో గట్టు వేణు, టింగిలికారి సత్యనారాయణ, ఇర్సడ్ల సదానందం, బయ్యు పైడి, రవ్వ శివప్రసాద్, జక్కుల మహేందర్, వేములపల్లి శ్రీలత, మామునూరి శ్రీనివాస్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంపూర్ణ వికాసానికి క్రీడలు కీలకం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 15:

విద్యార్థుల సంపూర్ణ వికాసంలో క్రీడలు, శారీరక వ్యాయామం కీలక పాత్ర పోషిస్తాయని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట్ డివిజన్ మల్లంపేట ఆకాష్ లేఅవుట్‌లోని శ్రీపల్లవి పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్లేగ్రౌండ్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాల ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంభీపూర్ రాజు మాట్లాడుతూ.. ఆట స్థలాలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునేందుకు



దోహదపడతాయని అన్నారు. విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశభక్తి ఉత్సాహంతో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులకు



స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు అర్కల అనంతస్వామి ముదిరాజ్, షామీర్‌పేట్ హనుమంతరావు, కాలనీ అధ్యక్షుడు అనిల్‌రెడ్డి, స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

-సూరదేవరాజు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సిరిసిల్ల పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ జెండా రెపరెపలాడుతుండగా నాయకులు, కార్యకర్తలు గౌరవ వందనం సమర్పించారు.అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. జాతీయ గీతం ఆలపిస్తున్న సమయంలో అక్కడ ఉన్న నాయకులు, కార్యకర్తలు గౌరవంగా నిలబడి దేశభక్తిని చాటుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు, దేశభక్తి నినాదాలతో పరిసర ప్రాంతం మార్మోగింది.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కాంగ్రెస్ నాయకులు స్మరించుకున్నారు. ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు మాట్లాడుతూ.. భారత



స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను ఎప్పటికీ మరచిపోకూడదని పేర్కొన్నారు.స్వాతంత్ర్యం సాధించిన భారతదేశాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ప్రజలందరూ కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ఐక్యంగా ఉండి దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.స్వాతంత్ర్య సమరయోధులు కలలు కన్న సమసమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. దేశ ప్రగతిలో యువత కీలక పాత్ర పోషించాలని, విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధి రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఒకరినొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన ఈ వేడుకలు దేశభక్తి వాతావరణాన్ని



నింపాయి. జాతీయ జెండా ఆవిష్కరణ, జాతీయ గీతాలాపన, దేశభక్తి నినాదాలతో కార్యక్రమం సందడిగా సాగింది. మొత్తంగా సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా, దేశభక్తి వాతావరణంలో ముగిశాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ గారు గ్రంథాలయం చైర్మన్ నాగుల సత్యనారాయణ గారు ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు మహిళ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొలనూరి రామదేవి కౌన్సిలర్లు కూరపాటి శ్రీశైలం కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ నాయకులు బొప్ప దేవయ మల్లయ్య కుడికల రవి

# సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమం..

# విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15, తెలంగాణ పత్రిక

సమాజ సేవే లక్ష్యంగా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా శనివారం రోజున శాభాష్ పల్లి లో ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రం లో విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చిన్నారులకు నోట్‌బుక్స్, పలకలు, పెన్సిల్లు, పెన్నులు, అందజేసి వారి విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించారు.ఈ కార్యక్రమానికి హాజరైనా సర్పంచ్ ఏ.టి యాదవ్,ఉప సర్పంచ్ పండుగ శ్రీనివాస్,వార్డ్



మెంబర్స్,ప్రధానోపాధ్యాయుడు సునీల్, ఉపాధ్యాయురాలు రమాదేవి ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏద్దండి రాజు, ట్రస్ట్ నిర్వాహకులు పిల్లి బాబు రావు, ట్రస్ట్ కోశాధికారి దూలం భూమేష్ గౌడ్,వేముల సతీష్, దర్శనాల సాయి,సంద్రగిరి రమేష్,అల్లాడి శివసాయి, హరి ప్రసాద్, గొట్టే నవీన్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆనందంగా విద్యా సామగ్రిని స్వీకరించగా, ట్రస్ట్ సభ్యులకు పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది మరియు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో విద్యాభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయని పలువురు కొనియాడారు.

# పత్రికల కథనాలకూ స్పందన కరవు!

-విద్యానగర్‌లో అక్రమ నిర్మాణాలపై వరుస కథనాలు.. అయినా కదలని అధికార యంత్రాంగం

-అధికారులపై రాజకీయ నాయకుల పెత్తనం ఉందా? ప్రజల్లో తీవ్ర చర్చ

మంచిర్యాల ఆగస్టు 15 :( తెలంగాణ పత్రిక )

విద్యానగర్‌లో సెల్లార్ తవ్వకాలు, బహుళ అంతస్తుల నిర్మాణాలు, నిబంధనల ఉల్లంఘనపై అనేకసార్లు పత్రికల్లో కథనాలు వెలువడినా ప్రభుత్వ యంత్రాంగంలో చలనం కనిపించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ మీడియా పదేపదే కథనాలు ప్రచురించినప్పటికీ సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు, భూమి హక్కులు, డీటీసీపీ నిబంధనలు, 1/70 చట్టం వర్తింపు వంటి అంశాలపై స్పష్టత ఇవ్వాల్సి ఉన్నప్పటికీ అధికారులు మౌనం వహిస్తున్నారనే




ఆరోపణలు ఉన్నాయి. పత్రికల్లో వరుసగా కథనాలు వచ్చినా నిర్మాణ పనులు మాత్రం కొనసాగుతున్నాయని స్థానికులు అంటున్నారు. అధికార యంత్రాంగంపై రాజకీయ పెత్తనం కొంతమంది రాజకీయ నాయకుల ప్రభావం కారణంగానే అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతున్నారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లతో అధికారులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వర్తించలేకపోతున్నారనే చర్చ కూడా జరుగుతోంది. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. వరుస కథనాలైనా.. చర్యలు ఎక్కడ ఒకే అంశంపై పలుమార్లు పత్రికల్లో వార్తలు వచ్చినప్పటికీ అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పత్రికా కథనాలను కేవలం వార్తలుగానే కాకుండా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులుగా పరిగణించి వాస్తవాలను పరిశీలించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. విద్యానగర్‌లో జరుగుతున్న నిర్మాణాలపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే రాజకీయ జోక్యం లేకుండా అధికారులు స్వతంత్రంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత







**-2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**-ఆగస్టు 15 నుంచి 2.50 లక్షల మంది అర్హులకు కొత్త సామాజిక భద్రతా పింఛన్లు**

**-పెద్దపల్లి జిల్లాలో 30,909 కొత్త రేషన్ కార్డులు -- 88,357 మందికి ప్రయోజనం**

**-రైతు భరోసా కింద 1,53,582 మంది రైతులకు రూ.161.38 కోట్లు**

**-1,40,116 కుటుంబాలకు గృహజ్యోతి ఉచిత విద్యుత్ - రూ.141.64 కోట్ల సబ్సిడీ**

**-5,982 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రూ.135 కోట్ల ఆర్థిక సహాయం**

**-మరో 5,250 ఇండ్లు మంజూరు**

**-పెద్దపల్లి ఆర్టీసీ బస్ డిపో నిర్మాణానికి రూ.8.40 కోట్లు -- పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి**

**-రూ.82 కోట్లతో నాలుగు వరుసల పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి చర్యలు**

**-కోకాకోలా సంస్థ రూ.700 కోట్లకు పైగా పెట్టుబడితో పెద్దపల్లి జిల్లాకు రాక**

**-స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**

పెద్దపల్లి,ప్రతినిధి ఆగష్టు 15 ( తెలంగాణ పత్రిక )

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో ప్రజల సంక్షేమం, జిల్లాల సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావుఅన్నారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పెద్దపల్లి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం జాతీయ గీతం వందేమాతరంఆలాపనతో ప్రారంభమైంది. అనంతరం ప్రభుత్వ విప్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులకు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రస్తుతం సుమారు 200 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి 1 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.50 లక్షల మంది అర్హులకు కొత్తగా సామాజిక భద్రతా పింఛన్లు అందించేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. మరో 4 లక్షల మంది అదనపు లబ్ధిదారులకు గృహజ్యోతి కింద నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మరో 5 లక్షల కుటుంబాలకు మహాలక్ష్మి పథకం కింద రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించేలా పథకాలను విస్తరిస్తున్నామని తెలిపారు.

### సంక్షేమ పథకాలతో ప్రజలకు ఆర్థిక భరోసా

పెద్దపల్లి జిల్లాలో కొత్తగా 30,909 రేషన్ కార్డులు మంజూరు చేసి 88,357 మందికి ప్రయోజనం కల్పించామని ప్రభుత్వ విప్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డుదారులకు నేటి నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభమవుతుందని చెప్పారు. చేయూత పింఛన్ల కింద జిల్లాలో 90,540 మందికి రూ.40.70 కోట్ల పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద రూ.14.03 కోట్ల సబ్సిడీతో 4.74 లక్షల సిలిండర్లను 1.19 లక్షల మంది లబ్ధిదారులకు రూ.500కే అందించామని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించడం ద్వారా రూ.245.27 కోట్లను ఆదా చేసుకున్నారని చెప్పారు. గృహజ్యోతి పథకం ద్వారా 1,40,116 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తూ ఇప్పటివరకు రూ.141.64 కోట్ల సబ్సిడీ అందించామని వివరించారు.

### ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల సాకారం

ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మాణాల పురోగతి ఆధారంగా జిల్లాలో ఇప్పటివరకు 5,982 మంది లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ.135 కోట్ల ఆర్థిక సహాయం జమ చేశామని ప్రభుత్వ విప్ తెలిపారు. రెండో విడతలో పెద్దపల్లి జిల్లాకు మరో 5,250 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. జిల్లాలో గుడిసెల్లో నివసిస్తున్న 186 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని చెప్పారు.

### రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ప్రభుత్వ విప్ స్పష్టం చేశారు. రైతు భరోసా కింద 1,53,582 మంది రైతులకు రూ.161.38 కోట్లు, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 23వ విడతలో 65,757 రైతు కుటుంబాలకు రూ.13.15 కోట్లు జమ చేశామని తెలిపారు.వ్యవసాయ రంగానికి 75,257 కనెక్షన్ల ద్వారా 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తూ ఏటా రూ.101 కోట్ల సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు.

రైతులకు మద్దతు ధరతో పాటు సన్నరకం ధాన్యానికి బోనస్ అందిస్తూ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025--26లో రూ.845.89 కోట్ల విలువైన 3.54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, రబీ సీజన్‌లో రూ.1,057 కోట్ల విలువైన 4.46 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు.ఆయిల్‌పామ్ విస్తరణలో భాగంగా ప్రస్తుత సంవత్సరం 571 ఎకరాల్లో పంట విస్తరించామని, మొదటి సంవత్సరం తోటల ఏర్పాటుకు రూ.86.79 లక్షలు, 2, 3, 4వ సంవత్సరాల నిర్వహణకు 2,173 ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంటకు రూ.91.27 లక్షలు, తెలంగాణ సూక్ష్మ నీటి సేద్య పథకం కింద 567 ఎకరాలకు రూ.1.33 కోట్ల రాయితీ అందించామని వివరించారు.

### విద్యారంగంలో పెద్దపల్లి జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం

అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా మౌలిక వసతుల కోసం సుమారు రూ.22 కోట్లు, భవిత కేంద్రాల అభివృద్ధికి రూ.66 లక్షలు, కస్తూర్బా విద్యాలయాల అభివృద్ధికి రూ.1.69 కోట్లు, ప్రీ-ప్రైమరీ విద్య బలోపేతానికి రూ.98.60 లక్షలు వినియోగించామని ప్రభుత్వ విప్ తెలిపారు.పునాది అక్షరాస్యత, సంఖ్యా సామర్థ్య సర్వేలో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచి, నాణ్యమైన బోధన, మెరుగైన అభ్యాస ఫలితాలు, డిజిటల్ విద్యలో పెద్దపల్లి జిల్లాను ఆదర్శంగా నిలుపుతున్నామని చెప్పారు.

### మహిళా సాధికారతకు పెద్దపీట

పెద్దపల్లి జిల్లాలో బ్యాంకు లింకేజీ ద్వారా 2,013 సంఘాలకు రూ.142.76 కోట్ల రుణాలు, స్త్రీనిధి ద్వారా 1,316 మంది సభ్యులకు రూ.12.80 కోట్ల రుణాలు మంజూరు చేశామని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల ద్వారా రూ.5.40 కోట్లతో 15 బస్సులు కొనుగోలు చేశామని చెప్పారు. రంగంపల్లి వద్ద ఏర్పాటు చేసిన మహిళా వ్యాపార నైపుణ్య కేంద్రం ద్వారా 703 మందికి శిక్షణ ఇచ్చామని తెలిపారు.

### ఉపాధి హామీ, జల సంరక్షణకు ప్రాధాన్యత

2026--27లో ఉపాధి హామీ పథకం ద్వారా 48,530 కుటుంబాలకు 14.72 లక్షల పనిదినాలు కల్పించి రూ.56.95 కోట్లు ఖర్చు చేశామని ప్రభుత్వ విప్ తెలిపారు. జూలై 1 నుంచి అమల్లోకి వచ్చిన వికసిత్ భారత్ గ్రామీణ్ గ్యారెంటీ రోజ్‌గార్ మరియు అజీవిక మిషన్ కింద ఇప్పటివరకు 90,804 పనిదినాలు కల్పించి రూ.2.61 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు.ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు తెలంగాణ జలసిరి కింద ఫార్మ్ పాండ్లు, బోర్‌వెల్ రీచార్జ్ గుంతలు, ఇంకుడు గుంతలు, ఊటకుంటల నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు.

### వైద్య రంగంలో ఆధునిక మౌలిక వసతులు

ఆరోగ్యశ్రీ ద్వారా 48,188 మందికి శస్త్రచికిత్సలు నిర్వహించి రూ.120.56 కోట్ల మేర లబ్ధి చేకూర్చామని ప్రభుత్వ విప్ తెలిపారు.రూ.101.45 కోట్ల అంచనా వ్యయంతో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని 50 నుంచి 100 పడకలకు విస్తరించడం, మంథనిలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం, గుంజపడుగులో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రామగుండంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.

### మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట

గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ హ్యామ్ మొదటి దశలో సుమారు 141 కిలోమీటర్ల మేర 44 రహదారి పనులు చేపడుతోందని తెలిపారు.

ప్లాన్ గ్రాంట్ల కింద 21 రహదారి పనులకు రూ.574 కోట్లతో 125 కిలోమీటర్లు, డీఎంఎఫ్‌టీ నిధులతో 19 రహదారి పనులకు రూ.187 కోట్లతో 43.08 కిలోమీటర్ల మేర అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.10 వంతెనల నిర్మాణం, విస్తరణకు రూ.482 కోట్లతో పనులు చేపట్టి 6 పూర్తి చేశామని, 56 రహదారి పనులకు రూ.141 కోట్లతో అభివృద్ధి, మరమ్మతులు చేపట్టి 41 పనులు పూర్తి చేశామని వివరించారు.

పెద్దపల్లి--కాల్వ శ్రీరాంపూర్--కూనారం రోడ్డులో రూ.119 కోట్లతో చేపట్టిన ఆర్‌ఓబీ పనులు 75 శాతం పూర్తయ్యాయని తెలిపారు.భవనాల విభాగంలో గోదావరిఖని, పెద్దపల్లి కోర్టు భవనాలకు రూ.104.81 కోట్లు, రామగుండం ఆసుపత్రికి రూ.160 కోట్లతో పనులు చేపట్టామని, ఆసుపత్రి భవనం పూర్తయ్యే దశలో ఉందని చెప్పారు. మంథనిలో ఎన్‌ఏసీ భవనానికి రూ.20 కోట్లు, విశ్రాంతి భవనానికి రూ.4.50 కోట్లు మంజూరు చేసి పనులు కొనసాగిస్తున్నామని తెలిపారు.

అమృత్ 2.0 కింద రూ.311 కోట్లు, యూఐడీఎఫ్ కింద రూ.201 కోట్లు, డీఎంఎఫ్‌టీ నిధుల ద్వారా రూ.88 కోట్లతో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, భూగర్భ మురుగునీటి వ్యవస్థ, వీధి దీపాలు తదితర అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.ప్రధానమంత్రి స్వనిధి పథకం ద్వారా 35,065 మంది వీధి వ్యాపారులకు రూ.69.54 కోట్ల రుణాలు అందించామని చెప్పారు. మహిళా సంఘాలకు రూ.4.08 కోట్ల వడ్డీ మాఫీ చేశామని తెలిపారు.

### పెద్దపల్లి ప్రజల దశాబ్దాల కల అయిన ఆర్టీసీ బస్ డిపోను ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోంది

బస్ డిపో నిర్మాణానికి ఆర్టీసీ రూ.8.40 కోట్లు మంజూరు చేసిందని, పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. త్వరలోనే నిర్మాణాన్ని పూర్తి చేసి పెద్దపల్లి ప్రజలకు బస్ డిపోను అందుబాటులోకి తీసుకురానున్నామని చెప్పారు.

పెద్దపల్లి ప్రజల చిరకాల కోరిక అయిన బైపాస్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రూ.82 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. నాలుగు వరుసలుగా, సెంట్రల్ లైటింగ్‌తో నిర్మించనున్న ఈ బైపాస్ రోడ్డు పట్టణ ట్రాఫిక్ రద్దీని తగ్గించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించనుందని చెప్పారు.

### పెద్దపల్లి పారిశ్రామిక ప్రగతికి కొత్త ఊతం

పెద్దపల్లి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిస్తూ టీజీఐపాస్ ద్వారా 31 యూనిట్లకు అనుమతులు మంజూరు చేసి రూ.17.75 కోట్ల పెట్టుబడులతో 346 ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమం చేశామని తెలిపారు.టీ--ఐడియా, టీ--ప్రైడ్ పథకాల కింద 24 పరిశ్రమలకు రూ.4.49 కోట్ల సబ్సిడీ, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా 29 యూనిట్లకు రూ.1.19 కోట్ల సబ్సిడీ అందించామని చెప్పారు.మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు మంథని మండలంలో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్లగ్ అండ్ ప్లే గార్మెంటింగ్ యూనిట్ల కోసం కేటాయించామని తెలిపారు. డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారా జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించామని చెప్పారు.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు కృషితో కోకాకోలా సంస్థ రూ.700 కోట్లకు పైగా పెట్టుబడితో పెద్దపల్లి జిల్లాకు వస్తోందని ప్రభుత్వ విప్ తెలిపారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన భూమిని గుర్తించామని, ఈ పరిశ్రమతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు పెద్దపల్లి జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి ఇది కీలకంగా మారనుందని అన్నారు.

### జాతీయ స్థాయి అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ స్థాయిలో సంగీత నాటక అవార్డుఅందుకున్న దురిశెట్టి రామయ్యను ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు ఘనంగా సన్మానించారు. కళారంగంలో ఆయన అందిస్తున్న సేవలను అభినందించారు.మంథని ప్రాంతంలో వరదల సమయంలో ప్రజలను రక్షించడంలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన అంతం శేఖర్, ఆకుల అరవింద్‌లను కూడా ప్రభుత్వ విప్ సన్మానించి అభినందించారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వారు చూపిన ధైర్యం, సేవా స్ఫూర్తి ఆదర్శనీయమని అన్నారు.

### తెలంగాణ రాష్ట్ర పోలీస్ సేవా పతకాలు అందుకున్న 12 మంది

విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ సేవా పతకాలు లభించాయి.

ఉత్తమ సేవా పతకం

1. ఎం. రవీందర్ -- ఎస్ఐ -- ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రామగుండం
2. టి. తిరుపతి -- ఏఎస్ఐ-2028 -- ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్
3. కె. శ్రీనివాస్ -- ఏఎస్ఐ-1955 -- రామగుండం పోలీస్ స్టేషన్

సేవా పతకం:

4. కె. ప్రవీణ్ కుమార్ -- సీఐ -- పెద్దపల్లి
5. ఎం.డి. అబ్దుల్ జలీల్ -- ఏఎస్ఐ-2021 -- ధర్మారం పోలీస్ స్టేషన్
6. బి. రామచంద్రయ్య -- ఏఎస్ఐ-1707 -- జూలపల్లి పోలీస్ స్టేషన్
7. యు. మల్లయ్య -- ఏఎస్ఐ-1624 -- ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రామగుండం
8. బి. బుచ్చన్ నాయుడు -- ఏఎస్ఐ-1906 -- ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్
9. పి. కుమారస్వామి -- ఏఆర్ఎస్ఐ -- సీఏఆర్, రామగుండం
10. ఎన్. శ్రీనివాస్ -- హెచ్‌సీ-151 -- సీఎస్‌బీ, రామగుండం
11. జె. రమేష్ -- హెచ్‌సీ-2498 -- ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రామగుండం
12. జి. రామలింగారెడ్డి -- ఏఆర్‌పీసీ-2026 -- సీఏఆర్, రామగుండం

ఈ సందర్భంగా సేవా పతక గ్రహీతలను ప్రభుత్వ విప్ అభినందించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు.

### విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు నిర్వహించిన దేశభక్తి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ధర్మారం కేజీబీవీ విద్యార్థులు హే శుభ్ ఆరంభ్ పాటకు, జూలపల్లి కేజీబీవీ విద్యార్థులు "తిరంగా"ఎత్తర జెండాపాటలకు ప్రదర్శనలు ఇచ్చారు. ఎంజేపీ విద్యార్థులు పాడుదామా స్వేచ్ఛా గీతం కు అందించిన ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది.విద్యార్థుల ప్రతిభను ప్రభుత్వ విప్ ప్రత్యేకంగా అభినందించారు.

### 244 మంది ఉద్యోగులకు ప్రశంసలు

జిల్లాలో విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించిన వివిధ శాఖలకు చెందిన 244 మంది ఉద్యోగులను ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు ప్రశంసించి అభినందించారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సేవలను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.శ్రీరాములు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, డిసిపి రాంరెడ్డి, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఆర్డీఓ బి. గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, కలెక్టరేట్ ఏఓ ప్రకాష్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాం

GENERAL NEWS

## ఆత్మకూరులో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు



**ఆత్మకూర్: ఆగస్టు 15, (తెలంగాణ పత్రిక):**
ఆత్మకూర్ సెక్షన్ కార్యాలయంలో ఏఈ ఎం. సుదర్శన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో విద్యుత్ లైన్లు తెగినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండి వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. తడిచిన విద్యుత్ స్తంభాలు, లైన్లకు దూరంగా ఉండాలని కోరారు. 200 యూనిట్లకు పైగా విద్యుత్ వినియోగించే వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని, నిరంతర విద్యుత్ సరఫరా కోసం వినియోగదారులందరూ సహకరించాలని ఏఈ కోరారు. కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్ సోమ్లా, లైన్మెన్లు, అసిస్టెంట్ లైన్మెన్లు, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరణకు విచ్చేసిన వి. హనుమంతరావుకు ఘన స్వాగతం



**కామారెడ్డి ,ఆగస్టు 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**
80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లాలోని ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన అధికారిక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ అభివృద్ధి సలహాదారు వి. హనుమంతరావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ వి. హనుమంతరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు.

## పాపన్నపేట చేనేత సహకార సంఘం వద్ద ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**-చైర్మన్ కొడపాక విట్టల్**
**పాపన్నపేట,ఆగస్టు15:(తెలంగాణ పత్రిక)**





మండల కేంద్రమైన పాపన్నపేట చేనేత సహకార సంఘం వద్ద శనివారం రోజు 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం చైర్మన్ కొడపాక విట్టల్ కొబ్బరికాయ కొట్టి జండా విష్కర చేశారు. ఈకార్యక్రమంలో చేనేత సహకార సంఘం చైర్మన్ కొడపాక విఠల్, ఉపాధ్యక్షులు పల్లె సంగమేశ్వర్, ప్రధాన కార్యదర్శి,డైరక్టర్లు దాసరి యాదగిరి,పల్లె లక్ష్మణ్, జూకంటి సంగయ్య, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు వళ్ళందేశీ శ్రీనివాస్,పద్మశాలి నాయకులు పోల శ్రీనివాస్,పల్లె రాములు,శివకుమార్, చామంతుల మల్లయ్యా,తూర్పు రాములు,తూర్పు రమేష్, యూగేందర్, బీకొండ రాములు, సంపత్, పల్లె సాయి, రాజేష్,పల్లె రాజు, కొడపాక బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యం, చతురతతోనే దేశం అభివృద్ధి

**-కామారెడ్డిమాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్**
**కామారెడ్డి ,ఆగస్టు 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



నైపుణ్యం, చతురతతో దేశం గణనీయమైన అభివృద్ధి సాధించిందని యువత ఉన్నత విద్యాలకాశాలతో మరింత ముందుకు సాగాలని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. శనివారం కామారెడ్డి బి ఆర్ఎస్ నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ప్రజలకు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలు.నాయకులు కౌన్సిలర్లు.మాజీ కౌన్సిలర్ పాల్గొన్నారు.

# తెలంగాణను 2047 నాటికి దేశంలోనే ప్రపంచంలో అగ్రగామి చేయడమే ప్రభుత్వ లక్ష్యం





**-రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ హజారుద్దీన్**
**జగిత్యాల, ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక):**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన స్వాతంత్య దినోత్సవం వేడుకలకు ముఖ్యతిథిగా రాష్ట్ర మైనార్టీల శాఖ మంత్రి మహమ్మద్ హాజరుద్దీన్ హాజరై గౌరవ వందనం స్వీకరించి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. ఆగస్టు 15 నుంచి అర్హులైన కొత్త లబ్ధిదారులకు చేయూత పింఛన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుందని జగిత్యాల జిల్లాలో 48,868 నూతన రేషన్ కార్డులు 87,837 మంది కుటుంబ సభ్యుల పేర్ల నమోదు ఇందిరా మహిళా శక్తి కింద రూ 213.98 కోట్ల వడ్డీ లేని రుణాలు 10,860 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు 2,112 ఇళ్ల పూర్తి రూ 230.94 కోట్ల చెల్లింపులు యాసంగిలో 55,141 మంది రైతుల నుంచి 3.97 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు రూ 745.13 కోట్లు చెల్లింపు రైతు భరోసా కింద 2,30,014 మంది రైతులకు 166.16 కోట్లు రైతు బీమాతో 5,424 కుటుంబాలకు రూ 271.02 కోట్ల ఆర్థిక చేయూత మూడు నియోజకవర్గాల్లో రూ 200 కోట్ల చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు 1,084.83 కోట్ల తో 292 రహదారులు భవనాల పనులు 224 పనులు పూర్తి అంశాలపై మంత్రి వివరించారు. జిల్లాలోని 20 మండలాలలో ఒక మండలంకు 5 రేషన్ స్మార్ట్ కార్డులు చొప్పున మొత్తం 100 నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసి వివిధ శాఖలలో సేవ చేసిన అధికారులకు ప్రశంశా పత్రాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్ అదనపు కలెక్టర్లు బి.రాజగౌడ్ బి.ఎస్ లత డిఆర్ఓ ప్రసాద్ ఆర్డిఓలు మార్కెట్ కమిటీ చైర్మన్ లు ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## జాతీయ జెండా సాక్షిగా దేశభక్తి చాటిన కామారెడ్డి కాంగ్రెస్ కార్యాలయం

**-డిసిసి అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యం లో**
**కామారెడ్డి , ఆగస్టు 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ జాతీయ జెండాను ఎగురవేసి, జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా ఏలే మల్లికార్జున్ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భిన్నత్వంలో ఏకత్వం, సమానత్వం, సౌభ్రాతృత్వం, దేశభక్తి వంటి విలువలను కాపాడుతూ బలమైన ప్రజాస్వామిక భారతదేశ నిర్మాణానికి ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నవ భారత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కర్తవ్యనిష్టతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ , గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి , టి పి సి సి జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి , మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ , మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ గారు, కామారెడ్డి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని సందీప్ కుమార్ , ఎస్టీ సెల్ అధ్యక్షులు, బీసీ సెల్ అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ జెండా సాక్షిగా దేశభక్తి చాటిన కామారెడ్డి కాంగ్రెస్ కార్యాలయం

**-డిసిసి అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యం లో**
**కామారెడ్డి , ఆగస్టు 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**




కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ జాతీయ జెండాను ఎగురవేసి, జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా ఏలే మల్లికార్జున్ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భిన్నత్వంలో ఏకత్వం, సమానత్వం, సౌభ్రాతృత్వం, దేశభక్తి వంటి విలువలను కాపాడుతూ బలమైన ప్రజాస్వామిక భారతదేశ నిర్మాణానికి ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నవ భారత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కర్తవ్యనిష్టతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ , గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి , టి పి సి సి జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి , మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ , మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ గారు, కామారెడ్డి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని సందీప్ కుమార్ , ఎస్టీ సెల్ అధ్యక్షులు, బీసీ సెల్ అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సువిద్య స్మార్ట్ స్కూల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

**జగిత్యాల టౌన్, ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక):**




జగిత్యాల పట్టణంలోని సువిద్య స్మార్ట్ స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ సుమేశ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా విద్యార్థులు ఉపాధ్యాయులు జాతీయ గీతాన్ని ఆలపిస్తూ జెండాకు వందనం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సాంప్రదాయ దుస్తుల్లో ఉపాధ్యాయులు వివిధ నృత్య ప్రదర్శనలకు అనుగుణంగా అలంకరించిన చిన్నారులు వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుమేశ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి ప్రసంగాలు నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. వివిధ క్రీడా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న కామారెడ్డి జిల్లా

**-బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు వి. హన్మంత్ రావు**

**కామారెడ్డి , ఆగస్టు 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని బీసీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు వి. హన్మంత్ రావు అన్నారు. రైతు సంక్షేమం నుంచి విద్య, వైద్యం వరకు ప్రతి వర్గానికి ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయని పేర్కొన్నారు. కామారెడ్డి ఇందిరాగాంధీ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. హన్మంత్ రావుకు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర స్వాగతం పలికారు. జెండావిష్కరణ చేసిన అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రైతుల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.



జిల్లాలో 4.12 లక్షల 822 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు.వ్యవసాయానికి 1.18 లక్షల 827 మంది రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తుండగా ఈ ఏడాది అదనంగా 924 కొత్త కనెక్షన్లకు మంజూరు చేశామని చెప్పారు. మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని వీహెచ్ అన్నారు. కొత్తగా చేయూత పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. 7.51 లక్షల మంది మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించామని, స్వయం సహాయక సంఘాలకు రూ.200 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు కల్పించామని పేర్కొన్నారు. విద్యార్థులకు యూనిఫాంలు, నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద గత ఏడాది జిల్లాలో 18,369 మందికి రూ.50.56 కోట్లు, ఈ ఏడాది 5,691 మందికి రూ.16.51 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు.

# పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా

**-30 టన్నుల బియ్యం స్వాధీనం**

**కామారెడ్డి, ఆగస్టు 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా భగ్నం30 టన్నుల బియ్యం కామారెడ్డి జిల్లా పోలీసులుస్వాధీనం చేసుకున్నారు లారీని అదుపులోకి తీసుకున్నారు. కామారెడ్డి జిల్లా పిట్లం పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ లారీ ఇద్దరు డ్రైవర్లు, మరో వ్యక్తిపై కేసు నమోదు ప్రతిభ కనబరిచిన పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అందించే పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న లారీని కామారెడ్డి జిల్లా పిట్లం పోలీసులు విజయవంతంగా పట్టుకున్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం విడుదల చేసిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి గుజరాత్‌కు అక్రమంగా తరలిస్తున్న సుమారు 30 టన్నుల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో బయటపడ్డ అక్రమ రవాణాపిట్లం పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై



ఆంజనేయులు తన సిబ్బంది వెంకటేష్, రాజేశ్వర్‌లతో కలిసి పిట్లం చౌరస్తా సమీపంలోని ఫ్లైఓవర్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఆ సమయంలో హైదరాబాద్ నుండి నాందేడ్ వైపు వెళ్తున్న (+జీ-25-ఖ-7022) నంబరు గల లారీని ఆపి తనిఖీ చేయగా, అందులో 632 పాలిథిన్ కవర్లలో అక్రమంగా నింపిన సుమారు 30 టన్నుల పీడీఎస్ బియ్యం బయటపడింది. దీంతో పోలీసులు వెంటనే బియ్యాన్ని, లారీని స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదుఈ ఘటనకు సంబంధించి లారీ డ్రైవర్లు పర్బత్ కరంటా దేవరాజ్ (52, బర్డోలి, సూరత్ జిల్లా, గుజరాత్), శరద్ ఆబా బచ్‌కర్ (ధూలే జిల్లా, మహారాష్ట్ర)లతో పాటు బియ్యం తరలిస్తున్న ఇబ్రహీం (హైదరాబాద్)పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని సమర్థవంతంగా పట్టుకున్న పిట్లం ఎస్సై ఆంజనేయులు మరియు సిబ్బంది వెంకటేష్, రాజేశ్వర్‌ల పనితీరును జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తులు, షూల పంపిణీ

**నంగునూరు, ఆగస్టు 15(తెలంగాణ పత్రిక):**

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 65 మంది విద్యార్థులకు దాతల సహకారంతో శనివారం క్రీడా దుస్తులు, షూలను పంపిణీ చేశారు. హైదరాబాద్‌కు చెందిన రాజా నిఖిల్--శ్వేత దంపతులు సుమారు రూ.50 వేల వ్యయంతో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్, షూలను అందజేశారు. ఈ సందర్భంగా దాతలు రాజా నిఖిల్--శ్వేత దంపతులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతోందని



పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు. గ్రామ సర్పంచ్ పోతరాజు రేణుక--రమేశ్ మాట్లాడుతూ "మానవ సేవయే మాధవ సేవ" అని అన్నారు. సాటి వారికి సహాయం చేయడం, సేవ చేయడం ప్రతి మనిషి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన క్రీడా దుస్తులు, షూలను అందించిన దాతల సేవాభావాన్ని అభినందించారు. అనంతరం రాజా నిఖిల్--శ్వేత దంపతులను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగారపు అఖిల కృష్ణ, వార్డు సభ్యులు నరేశ్, ప్రవీణ్, మల్లేశం, నర్సింలు, మంగ రాజు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 15:**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజాంపేట్ సర్కిల్‌లోని 275వ డివిజన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో శనివారం పలు ప్రాంతాల్లో పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో బండారి లేఔట్‌లోని చౌదరి సూపర్ మార్కెట్, నిజాంపేట్ హనుమాన్ ఆలయంతో పాటు వివిధ ప్రాంతాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. బండారి లేఔట్‌లోని చౌదరి సూపర్ మార్కెట్ వద్ద నిర్వహించిన వేడుకలకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి భావాలను చాటారు. నిజాంపేట్ హనుమాన్ ఆలయం వద్ద జరిగిన కార్యక్రమంలో బిక్షపతి యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ సమైక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు సచిన్, శ్రీనివాస్ గుప్తా, దాసి నాగరాజు, సుమన్‌రావు, ఎన్‌ఆర్‌కే ముదిరాజ్, సిద్ధు, వెంకటేష్, అమరేందర్, మల్లేష్‌గౌడ్, రాజశేఖర్, శ్రీకాంత్‌గౌడ్, పాండు, నరసింహారెడ్డి, శిల్పారెడ్డి, పద్మప్రసాద్, కౌశిక్, జోసఫ్, అమర్, రాజేష్, ఫణి, రామకృష్ణ, బోస్ తదితరులు పాల్గొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన సునీల్ మహేశ్వరి, రూపేష్, త్రిలోచన్, వీహెచ్‌పీకి చెందిన వెంకటేష్‌తో పాటు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## జెండా ఎగరేసిన ఎమ్మెల్యే కాటేపల్లి రమణారెడ్డి



**కామారెడ్డి ఆగస్టు 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు ఈ కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డితో పాటు బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ, నాయకులు, బీజేపీ కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆర్సేటి లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక)ఆగష్టు 15**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్సేటి డైరెక్టర్ బాపు జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమంలో విశాల్,బ్రాంచ్ మేనేజర్లు,మధు, సిబ్బంది శ్రీధర్, రాకేష్, వసంత, భరత్‌తో పాటు శిక్షకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధిలో యువత, నిరుద్యోగులు స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఆర్సేటి ద్వారా అందిస్తున్న వివిధ స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని యువత స్వయం సమృద్ధి సాధించాలని కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆకాంక్షించారు.

## ఆత్మకూరులో కూడా చైర్మన్ ఇనగాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- ఘనంగా తిరంగా ర్యాలీ**




**ఆత్మకూర్, ఆగస్టు 15:**

దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆత్మకూర్ మండలంలో కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలను చేతబూని పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, యువత దేశభక్తి నినాదాలతో ర్యాలీని ఉత్సాహంగా నిర్వహించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను నేటి తరాలు కొనసాగించాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ర్యాలీలో జాతీయ సమైక్యత, దేశభక్తి, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, ప్రజలందరూ ఐక్యంగా దేశ ప్రగతికి కృషి చేయాలని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పర్వతగిరి, తనుగుల సందీప్, నాయకులు,కార్యకర్తలు, యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# నిజాంపేట్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 15:

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజాంపేట్ సర్కిల్ పరిధిలో సీపీఐ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి, దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పోరాడిన తొలి రాజకీయ పార్టీలలో భారత కమ్యూనిస్టు పార్టీ ముందంజలో ఉందని పాలభిందెల శ్రీనివాస్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పలువురు కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు త్యాగాలు చేసి ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశంలో ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులు, కర్షకుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశి యాదయ్య, వాసు, ఏఐటీయూసీ నిజాంపేట్ కన్వీనర్ పొన్నకంటి దస్తగిరి, మల్లేష్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ కార్యాలయంలో మువ్వన్నెల జెండా ఆవిష్కరణ



జగిత్యాల టౌన్, ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మోతే రోడ్డులో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరైయారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ సమిండ్ల వాణిశ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం పీసీసీ సెక్రటరీ బండ శంకర్ పీసీసీ సేవాదళ్ సెక్రటరీ ముకేష్ ఖన్నా సెల్ చాంద్ పాషా మన్సూర్ బీరం రాజేష్ బాలుస సాయి డీసీసీ సెక్రటరీ పులి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మార్కెటింగ్ శాఖ ఉత్తమ ఉద్యోగిగా నార మనోహర్



పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 15 ( తెలంగాణ పత్రిక )

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సందర్భంగా పెద్దపల్లి కలక్టరేట్ లో నిర్వహించిన వేడుకలలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ లో ప్రత్యేక శ్రేణి కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న నార మనోహర్ కు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రం అందుకున్నారు..ఉత్తమ ఉద్యోగిగా నార మనోహర్ అవార్డు అందుకోవడం పట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు , జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సూపర్ వైజర్ సిహెచ్. ప్రేమ్ కుమార్ , డైరెక్టర్లు, సిబ్బంది అభినందలు తెలిపారు.

# పేదలకు నాణ్యమైన సన్నబియ్యం.అర్హులందరికీ రేషన్ కార్డులు







-పెద్దపల్లి జిల్లాలో 2 లక్షల 46 వేల 157 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
-30 వేలకు పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు
-సన్న బియ్యం పథకం దుర్వినియోగం కాకుండా చర్యలు
-116 కులాంతర వివాహ జంటలకు రూ.2.లక్షల 50 వేల చొప్పున ప్రోత్సాహకం పంపిణీ
-స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న
-ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

పెద్దపల్లి,ప్రతినిధిఆగష్టు 15 ( తెలంగాణ పత్రిక )

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించడంతో పాటు పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తోందని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణా రావు మాట్లాడుతూ,స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి జిల్లా నుంచి రాష్ట్ర వ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించగా, అదే సమయంలో అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో రేషన్ కార్డు పెద్ద పుస్తకం రూపంలో ఉండేదని, ప్రస్తుతం సులభంగా వెంట తీసుకెళ్లే విధంగా స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అనేక కుటుంబాలు రేషన్ కార్డులు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు పాత కార్డుల్లో కొత్త లబ్ధిదారులను చేర్చినట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 2 లక్షల 46 వేల 157 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నామని, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రేషన్ షాపుల ద్వారా పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి విక్రయించే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ప్రజలు నాణ్యమైన సన్నబియ్యాన్ని ఆహారంగా వినియోగిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం పథకం దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించడం సరికాదని, అవసరం లేని వారు రేషన్ బియ్యం తీసుకోకుండా ఉండాలని సూచించారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో అమలు చేస్తున్న ఈ పథకం అర్హులైన పేదలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.రేషన్ ద్వారా అందిస్తున్న సన్నబియ్యం మార్కెట్‌లో కిలోకు సుమారు రూ.60 విలువ కలిగిన నాణ్యమైన బియ్యమని, ఈ బియ్యాన్ని మన రైతుల నుంచే ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు. రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్‌ను ప్రభుత్వం అందిస్తోందని, రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో సుమారు రూ.1,050 కోట్ల మేర బోనస్ చెల్లింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోనే సుమారు రూ.60 కోట్ల బోనస్ రైతులకు అందిందని తెలిపారు. పెద్దపల్లిలో ఉత్పత్తి అవుతున్న సన్నబియ్యం సిరిసిల్ల, మంచిర్యాల తదితర జిల్లాలకు కూడా సరఫరా అవుతోందన్నారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,

పెద్దపల్లి జిల్లాలో 30 వేలకు పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, మొత్తం 2 లక్షల 46 వేల 157 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించనున్నామని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ అని, ఇంకా ఎవరైనా అర్హులు మిగిలి ఉంటే మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.స్మార్ట్ రేషన్ కార్డులను టి-రేషన్ యాప్‌కు అనుసంధానం చేయనున్నామని, హోలోగ్రామ్, క్యూ ఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా రేషన్ సేవలు అందించేందుకు సాంకేతికతను వినియోగిస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం కులాంతర వివాహాలు చేసుకున్న 116 జంటలకు రూ.2.50 లక్షల చొప్పున ప్రోత్సాహక ఫిక్సడ్ డిపాజిట్ బాండ్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీరాములు, పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల మేనేజర్ శ్రీకాంత్,ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, సంబంధిత అధికారులు,అన్ని మండలాల తాసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

-మహనీయుల వేషధారణ చిన్నారులు
-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ముధోల్:ఆగస్టు15(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ తో పాటు వివిధ గ్రామాల్లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కన్నుల పండువగా శనివారం జరుపుకున్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీ లత, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి లక్ష్మణ్, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ రవీందర్ నాయక్ , సహకార సంఘంలో పిఏసిఎస్ చైర్మన్ సాయి రామ్ , గ్రామపంచాయతీలో సర్పంచ్ షబానా ఎజాజ్ ఉద్దీన్,ఎమ్మార్సీ కార్యాలయంలో మండల విద్యాధికారి రమణ రెడ్డి, వ్యవసాయ పరిశోధన స్థానంలో డాక్టర్ దినేష్ , ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో రాజ శ్రీ, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్డెంట్ అనిల్ కుమార్,



పంచాయతీ రాజ్ కార్యాలయంలో డీ ఈ ఈ లింగన్న,వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏవో రచన, ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సూర్యదాస్ మహాడే, ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు షఫీవుల్లా ఖాన్, జొంది లే సునీల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పవన్ కుమార్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపాల్ ఫరత్



బేగం,బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ వెంకటేష్, టీజీ డబ్ల్యూఆర్జెసి బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్ పద్మ, రవీంద్ర, అక్షర, సంకల్ప్ , సరస్వతి శిశు మందిర్ పాఠశాలల్లో అసంవార్ సాయినాథ్, జారీ పోర్ట్ సుభాష్ , శేషారావు, సారథి రాజు లు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# మహనీయుల ఆశయాలు నెరవేర్చాలి

- రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 15 ( తెలంగాణ పత్రిక )

స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన అమరవీరులు, మహనీయుల ఆశయాలను నెరవేర్చాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఊషన్నపల్లి ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య కోరారు. శనివారం ఆయన ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో వివిధ వేషధారణలతో పిల్లలు భారీ ఊరేగింపు నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేస్తూ నినాదాలు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ప్రత్యేక చొరవ తీసుకొని జూన్, జూలై మాసంలో 100 శాతం పాఠశాలకు హాజరైన పదిమంది పిల్లలకు ప్రశంసా పత్రాలు అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా ఈర్లసమ్మయ్య మాట్లాడుతూ పాఠశాల పిల్లలు



బాగా చదువుకొని ఉత్తమ పౌరులుగా ఎదిగి, మహనీయుల అడుగుజాడల్లో నడవాలన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రైవేట్ పాఠశాలలు ఉండవని, మనదేశంలో అవి రోజురోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయన్నారు. చాలామంది పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ ఉచిత పథకాల ద్వారా వస్తున్న డబ్బుతో తమ పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలల్లో చదివిస్తున్నారని, దాంతో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమవుతు న్నాయన్నారు. ప్రైవేటు విద్యా భావితరాలకు అంత మంచిది కాదని, ఈ విషయాన్ని తల్లిదండ్రులు, ప్రజలు గుర్తెరుగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్పర్సన్ పెండ్లి స్వరూప, ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, సరిత, పిల్లల తల్లిదండ్రులు నోముల కిరణ్, ముస్కు శివరామకృష్ణ, ముసుకు సతీష్, విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నంగునూరు, ఆగస్టు 15(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట మార్కెట్ కమిటీ కార్యాలయంలో దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ పతాకానికి వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఎందరో స్వాతంత్ర్య సమర యోధులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడటం వల్లే మనకు స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం రైతులు, కార్మికులు, వ్యాపారులు, ఉద్యోగులు సహా



అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కృషి చేయాల్సిన బాధ్యత మార్కెట్ కమిటీ పాలకవర్గంపై ఉందని దేవులపల్లి యాదగిరి అన్నారు. రైతుల సంక్షేమానికి మార్కెట్ కమిటీ పాలకవర్గం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధన్నపేట సర్పంచ్ సంగు పురేందర్, ఉపసర్పంచ్ చిలుకల తిరుపతి రెడ్డి, వార్డు సభ్యులు కందికట్ల రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొట్టం రంగారెడ్డి, నాయకులు తిరుపతి, పంగ రాజశేఖరరెడ్డి, బంగారు నర్సింలు, ఆదిమూలం మైసయ్య, హమాలీ సభ్యులు మహిపాల్, రాజిరెడ్డి, మధు, ఏజాజ్, మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు... ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 15:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఘనంగా నిర్వహించారు. అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయులను స్మరించుకుంటూ వారు చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బిఎల్ఆర్ పాల్గొన్నారు. అక్కడ జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. అదేవిధంగా బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో



మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు పల్లి పట్టి మిఠాయి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని విద్యార్థులు ఆనందోత్సాహాలతో జరుపుకునేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని విశ్వకర్మ కార్పెంటర్స్ యూనియన్ మరియు నాయి బ్రాహ్మణ సంఘం



ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, ప్రజల సంక్షేమం మరియు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, కుల సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూర్ శాసనసభ్యులు క్యాంప్ ఆఫీస్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆగస్టు 15 కరీంనగర్

కరీంనగర్ జిల్లాలోని మానకొండూరు అసెంబ్లీ కాన్స్టెన్సీ క్యాంప్ ఆఫీస్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది ఈ ప్రోగ్రామ్కు స్థానిక ప్రభుత్వ పాఠశాల ఎల్ఎండి కాలనీ బాల బాలికలు క్యాంప్ ఆఫీస్ కు వచ్చి వారి యొక్క నృత్య ప్రదర్శన నిర్వహించుకోవడం జరిగినది జెండా ఆవిష్కరణ తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరీ ముఖ్యంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బన్సిలాల్ ఆధ్వర్యంలో పిల్లలచే లిజన్ డాన్స్ నృత్య ప్రదర్శన చేయించడం జరిగినది స్థానిక శాసనసభ్యులు మరియు రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు పిల్లలు చేసిన నృత్యంను తిలకించి చాలా సంతోషించడం జరిగినది స్థానిక శాసనసభ్యులు పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ చాలా చక్కగా చదువుకొని మీరు



భవిష్యత్తులో మంచి మంచి ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్లాలని కొనియాడారు మీరు బాగా చదివి మీ తల్లిదండ్రులకు మరియు మీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సహ ఉపాధ్యాయులు స్థానిక మహాత్మా నగర్ సర్పంచ్ పొన్నాల సంపత్ గారు, ఉప సర్పంచి, వార్డు మెంబర్లు, గ్రామ ప్రముఖులు మండలంలోని ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేసినారు

## రెపరెపలడినా మువ్వన్నెల జెండా

తానూర్:15ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రం తో పాటు ఆయా గ్రామాల్లో శనివారం పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఎగురవేశారు జాతీయ గీతం తో పాటు వందేమాతరం గేయాన్ని ఆలపించారు. విద్య సంస్థలు, రాజకీయ పార్టీలు, పలు సంఘాలు, ప్రభుత్వ ,ప్రైవేటు కార్యాలయాలు పోలీస్ స్టేషన్ లో అధికారులు నాయకులు జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. పలు పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయగా విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఎమ్మార్వో కార్యాలయంలో మహేందర్ నాథ్, ఎంపీడీవో కార్యాలయంలో శ్రీధర్, పోలీస్ స్టేషన్లో షేక్ జుబేర్,



గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సుగంధ మాధవ్ రావ్, రైతు వేదికలో ఏఓ మనీషా, జిల్లా పరిషత్ పాఠశాలలో సాయిబాబు ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం హంగీర్గ సొసైటీ లో



చైర్మన్ నారాయణరావ్ పాటిల్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో అలేఖ్య, ప్రెస్ క్లబ్ లో రాందాస్ జాతీయ జెండా ఎగురవేశారు.

## చేనేత సంఘాల వద్ద జాతీయ పతాకాల ఆవిష్కరణలు



కామారెడ్డి, ఆగస్టు 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ,బిబిపేట్ చేనేత సహకార సంఘ లాఆవరణలో సంఘం అధ్యక్షులు అలవాల శ్రీనివాస్, బత్తిని సిద్ధ రాములు జాతీయ జెండాను ఆవిష్కరించారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఐరన్ నరసయ్య ఉపసర్పంచ్ శ్రీనివాస్ మాజీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు కార్యవర్గం సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

-ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణ

ఆత్మకూర్: ఆగస్టు 15 , (తెలంగాణ పత్రిక).

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆత్మకూర్ మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆత్మకూరు మండల కేంద్రంలో కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకల ర్యాలీ ఘనంగా నిర్వహించారు.అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. దేశ అభివృద్ధి, సమగ్రత, సార్వభౌమత్వం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అధికారులు పిలుపునిచ్చారు. మండలంలోని విద్యుత్ శాఖ, రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, పంచాయతీరాజ్ తదితర శాఖల కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అధికారులు కోరారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆత్మకూర్ మండల కేంద్రంలో దేశభక్తి వాతావరణం నెలకొంది.

## చెరువుపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి సతీష్ రెడ్డి కి ఉత్తమ ఉద్యోగి అవార్డు



మాడుగులపల్లి// నల్గొండ// ఆగస్టు 15:(తెలంగాణ పత్రిక):-

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మాడ్గులపల్లి మండలం చెరువుపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి బీరవెల్లి సతీష్ రెడ్డికి ఉత్తమ ఉద్యోగి అవార్డు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, రోడ్డు రవాణా సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా సతీష్ రెడ్డి అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. గ్రామపంచాయతీలో ప్రజలకు అందిస్తున్న సేవలు ప్రభుత్వ కార్యక్రమాల అమలులో చూపుతున్న చొరవ, గ్రామ అభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి ఆయనను ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అవార్డు అందుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని సతీష్ రెడ్డి తెలిపారు. ఈ గుర్తింపు తన బాధ్యతను మరింత పెంచిందని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అవార్డు అందుకున్న సతీష్ రెడ్డిని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు అభినందించారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## కరీంనగర్ TGMRSJC బాయ్స్ పాఠశాల విద్యార్థులకు స్టైయిన్ లెస్ స్టీల్ వాటర్ బాటిల్స్ బహుకరణ




తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆగస్టు 15 కరీంనగర్.

TGMRSJC కరీంనగర్ బాయ్స్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్లాస్టిక్ బాటిల్ల వినియోగాన్ని వివరించు ప్రతి విద్యార్థికి ఒక స్టైల్ వాటర్ బాటిల్ దించాలని నా ప్రయత్నం చాలా రోజులుగా కొనసాగుతుంది మా ప్రయత్నానికి స్పందించి మా పాఠశాలలో పనిచేస్తున్న డీజీపీ హిందీ శ్రీ భవాని సింగ్ గారు మరియు వారి సోదరుడు కలిసి మా పాఠశాలలోని ప్రతి విద్యార్థికి సుమారు 433 స్పెయిన్ లెస్ స్టీల్ వాటర్ బాటిల్లను మొత్తం Rs 51. 970 విలువతో అందించడం ఎంతో అభినందనీయం విద్యార్థుల ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణ పట్ల వారు చూపించిన శ్రద్ధ మరియు సేవాభావానికి టి జి ఎం ఆర్ ఎస్ జె సి బాయ్స్ కరీంనగర్ తరఫున శ్రీ భవాని సింగ్ గారికి మరియు వారి సోదరునికి మా పాఠశాల యొక్క తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము వారి సేవ స్ఫూర్తి మరేంధర్కో ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నా.

## ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి: ఎంపీడీవో శ్రీధర్




తానూర్: 15ఆగస్టు(తెలంగాణ పత్రిక)

ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించినున్నట్లు ఎంపీడీవో శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు ప్రజలు తమ సమస్యలు విజ్ఞప్తులపై నేరుగా దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. మండల స్థాయి అధికారులు అందరూ నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరు కావాలి. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

## 40వ వార్డులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగష్టు 15

40వ వార్డులో స్నేహమిత్ర యూత్,మేర సంఘం,భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి సందేశాన్ని అందించారు. యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యువత స్థానికులు పాల్గొన్నారు.

# ఐజేయు జిల్లా టౌన్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





జగిత్యాల, ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) జిల్లా శాఖ ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ధరూర్ క్యాంపు లోని ఐజేయు జిల్లా యూనియన్ మరియు ప్రెస్ క్లబ్ కార్యాలయాల్లో నిర్వహించిన ఉత్సవాల్లో జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఎల్లాల రాజేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు బెజ్జంకి సంపూర్ణ చారి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల ఫలితంగా భారత దేశానికి స్వాతంత్రం లభించిందని స్వాతంత్ర ఫలాలను సామాన్యులకు అందజేయడంతో పాటు ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టుల పాత్ర కీలకమని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయి వరకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర వహిస్తున్న జర్నలిస్టులు ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం శోచనీయమన్నారు. పార్టీలు మారినా నేతలు మారినా ప్రజా ప్రతి నిధులు మారినా జర్నలిస్టుల తలరాతలు మాత్రం మారడం లేదన్నారు. రెండేళ్ల క్రితం ఇళ్ల స్థలాల కోసం నెల రోజుల పాటు నిరాహార దీక్ష, నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆ సమయంలో అన్ని పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు తమకు సంఘీ భావం తెలిపి త్వరలోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఆ హామీ నెరవేరకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించి జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగుల గోపాలచారి టీవీ సూర్యం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్ జిల్లా యూనియన్ నాయకులు జగిత్యాల ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఈ దేశ పురోగతికి కమ్యూనిస్టు ఉద్యమాలే కీలకం

-కామ్రేడ్ రాగిరెడ్డి వీరారెడ్డి 45వ వర్ధంతి సభలో డబ్బికార్ మల్లేష్





మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 15:(తెలంగాణ పత్రిక):-

ఈ దేశం అభివృద్ధి పదాన నడవాలన్న ప్రజా వ్యతిరేక పరిపాలన కొనసాగిస్తున్నప్పుడు పాలకులకు బుద్ధి చెప్పి ప్రజల హక్కులను సాధించే, కమ్యూనిస్టు ఉద్యమాలు కీలకమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారు మల్లేష్ పేర్కొన్నారు. ఈరోజు మిర్యాలగూడ మండలం రాయనిపాలెం గ్రామంలో సిపిఎం మిర్యాలగూడ ఉద్యమ నిర్మాణ కర్త,విప్లవ వీర కిశోరం, అమరజీవి కామ్రేడ్ రాగిరెడ్డి వీరారెడ్డి 45వ వర్ధంతి సభ రాయనిపాలెం గ్రామంలో వారి స్తూపం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో రాజ్యాంగం ఇప్పటివరకు రక్షించబడుతుంది అన్నరు. ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేట్ కబంధహస్తాల కింద బందీ కాకుండా రక్షించబడుతున్నాయి అన్నరు. అంబానీ అదానిలాంటి బడా పెట్టుబడిదారులకు ప్రజా ఆస్తులు తాకట్టు పెడుతున్న వాటిని ఎప్పటికప్పుడు ఎండగడుతూ పాలకుల గుండెల్లో గుబులు పుట్టించే కమ్యూనిస్టు పార్టీ చేసే ఉద్యమాలు ఈ దేశంలో ప్రజల హక్కులను కాపాడడంలో అగ్రభాగాన ఉన్నాదని ఈ సందర్భంగా వారు తెలిపారు. అటువంటి ఉద్యమాన్ని ప్రజలకు కూడు గూడు నీడ కోసం 1980 సంవత్సరం కంటే ముందు ఇంకా పూర్తిస్థాయి విద్య అందుబాటులో రాని కాలంలో ప్రజలందరిని చైతన్యవంతం చేసి వారికి భూమి పంచి ప్రజా హక్కుల్ని గుర్తు చేసి వారి పక్షాన పోరాడుతున్న సమయంలో కన్నుగీటిన కాంగ్రెస్ గుండాలు దాడి చేసి వీరన్న ను హతమార్చిన ఒక వీరుడు మరణిస్తే వేలకొలది వీరులు ఉదయిస్తారనీ అలాగే ఈ ప్రాంతంలో అనేక సంవత్సరాల పాటు కమ్యూనిస్టు పార్టీ పరిపాలన చేసి గ్రామాన్ని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పదాన నడిపిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. విద్యార్థుల కోసం యువకుల కోసం అహర్నిశలు కృషి చేసిన వారి ఆశయ సాధన కోసం నేటి విద్యార్థులు లోకం యువజన లోకం పాటుపడాలని కుల, మతాలకు వ్యతిరేకంగా విశాలమైన సమ సమాజ స్థాపన కోసం పనిచేయాలని ఈ సందర్భంగా వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, పాదూరి శశిధర్ రెడ్డి, భావండ్ల పాండు, సిపిఎం సీనియర్ నాయకురాలు గాదే పద్మమ్మ, నాయకులు కొన్ రెడ్డి వెంకటరెడ్డి, నాయకులు పాదురు గోవర్ధన, పట్టం రామచంద్రయ్య, కందుకూరు రమేష్ బాబు, సైదా నాయక్, జగన్, కన్నెకంటి రామకృష్ణ, పొదిలా శ్రీనివాస్, చౌగాని వెంకన్న, దేశిరామ్ నాయక్, పాదూరి గోవర్ధన, వస్కుల సూర్యం, బ్రహ్మాచారి, ఆశీర్వాదం, రాజు గోవిందు, వరప్రసాద్, పట్టేటి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నరు.

# తెలంగాణ ఉద్యమంలో తొలి అమరవీరుడు శ్రీకాంత్ చారి 41వ జన్మదిన వేడుకలు



-శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలతో ఘనమైన నివాళులు....బీసీ జేఏసీ, బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

మిర్యాలగూడ ప్రతినిధి //ఆగస్టు 15:(తెలంగాణ పత్రిక):-

శ్రీకాంత్ చారి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు ముఖ్యంగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన భారీ ఎత్తున ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. కాసోజ్ శ్రీకాంత్ చారి జన్మదినం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమ కళాకారులకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా కేక కమిటీ నివేదికను త్వరగా వెంటనే పూర్తి చేసి హామీలు అమలు చేసి ఉద్యమకారులందరికీ న్యాయం చేయాలి అని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో భావితరాల భవిష్యత్తు కొరకు ఆత్మబలిదానం చేసుకున్న అమరవీరుడు బడుగు బలహీన వర్గాల ఉద్యమ ఆశాజ్యోతి కాసోజ్ శ్రీకాంత్ చారి 41వ జన్మదిన సందర్భంగా స్థానిక మిర్యాలగూడ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద కాసోజ్ శ్రీకాంత్ చారి చిత్రపటానికి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా పూల మాలలతో నివాళులర్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో స్వరాష్ట్రం కోసం ఆత్మార్పణం చేసుకున్న మరీదశ తొలి ఉద్యమకారుడు కాసోజ్ శ్రీకాంత్ చారి అని అన్నారు. కాసోజ్ శ్రీకాంత్ చారి మోత్కూరు మండలం పొడిచేడు గ్రామానికి చెందిన కాసోజ్ వెంకటాచారి శంకరమ్మ దంపతులకు పెద్ద కుమారుడు శ్రీకాంత్ చారి వీరిది సాధారణ పేద కుటుంబం తెలంగాణ ఉద్యమకారులపై ప్రభుత్వం దమన కాండ అరెస్టులను చూసి శ్రీకాంత్ చారి తట్టుకోలేకపోయాడు ఉద్వేగంతో కట్టాలు తెచ్చుకున్న ఆగ్రహంతో తన చావుతో ఆయన ఈ మొండి ప్రభుత్వంతో చలనం తీసుకురావాలని కోరుతూ ఆత్మబలిదానం చేసుకోవడం జరిగిందన్నారు. 2009 నవంబర్ 29న హైదరాబాదులోని ఎల్బీనగర్ చౌరస్తాలో ఒంటిమీద పెట్రోల్ పోసుకొని నిప్పుటించుకున్నాడు కాలిన గాయాలతో చికిత్స పొందుతూ డిసెంబర్ 3న రాత్రి 10:30 గంటలకు తుది శ్వాస విడిచారు అని అన్నారు శ్రీకాంత్ చారి మరణం వృధా కాలేదు. శ్రీకాంత్ చారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడి నడుంబించాలన్నారు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన భారీ పెద్ద మొత్తంలో ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు శ్రీకాంత్ చారి 41వ జన్మదిన సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమ కళాకారులకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా కేకే కమిటీ నివేదికను త్వరగా వెంటనే పూర్తి చేసి హామీలు అమలు చేసి ఉద్యమకారులందరికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య, రజక, వై విజయలక్ష్మి, లవన్ కుమార్ శ్రీనివాస్, దుర్గాప్రసాద్, నరేష్ నాగార్జున, సునీల్, రాంబాబు, హరి, బాలరాజ్, విజయ్, సుదర్శన్,కోటేష్ మమత, స్వాతి,విజయ లావణ్య,వెన్నెల, కీర్తి,నిర్మల, చాందిని తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలోఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

**-త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ & అభివృద్ధి సలహాదారులు వి. హనుమంతరావు**

**-ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

కామారెడ్డి ,ఆగస్టు 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర వి. హనుమంతరావు విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మీదట, పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని నివేదిస్తూ, ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక, అటవీ, విద్యా, వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమం, మిషన్





భగీరథ, నీటి పారుదల, సమగ్ర శిక్ష అభియాన్ తదితర శాఖల ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్ ను సందర్శించారు. . ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. పతకాలు పొందిన పోలీసులకు మెడల్స్ బహూకరించారు. స్వాతంత్ర్య సమర యోధులను, వారి కుటుంబీకులను ఘనంగా సన్మానించారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. పాఠశాలల చిన్నారులు సాంస్కృతిక గేయాలపై చక్కటి అభినయం ప్రదర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి వి. హనుమంతరావు ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ మదన్ మోహన్ రావు, జిల్లా గ్రంధాలయ శాఖ మధ్య చంద్రకాంత్ రెడ్డి. మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ విక్టర్. అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి,డి ఆర్ వో పాండు. ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగష్టు 15

ఈ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏండ్లు గడుస్తుండగా,భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు నెపంతో తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్రాలో కలిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు,హక్కుల కోసం కెసిఆర్ సారథ్యంలో పోరాడి తెలంగాణ సాధించారు.దశాబ్ద కాలం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారు. ప్రపంచంలోనే అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేపట్టకుండా రేవంత్ రెడ్డి రైతులపై వివక్ష చూపుతున్నారు.కాంగ్రెస్ పాలనలో రైతు బంధు ఉందో లేదో తెలియదు,రైతు బీమా కనుమరుగు అవుతుంది. కళ్యాణ లక్ష్మీ నిలిపివేత పై రేవంత్ రెడ్డి కనీసం కౌంటర్ దాఖలు చేయకపోవడం నిరుపేదల పట్ల ఆయనకున్న శ్రద్ధ కు అద్దం పడుతుంది. ఎన్నికలో ఆడబిడ్డలకు 2500 ఇస్తామని, ప్రజలను ఆశల పల్లకిలో ఊరేగించారు.ఈరోజు నుండి ప్రారంభించే పెన్షన్ లో వృద్ధులకు, బీడీ కార్మికులకు అవకాశం



లేదు.రేవంత్ రెడ్డి పాలనలో ప్రతి వర్గం మోసపోతోంది.సమగ్ర కుటుంబ సర్వేతో పోల్చుకుంటే రేవంత్ ప్రభుత్వం సర్వేలో బీసి జనాభా 5 శాతం తగ్గించారు.జగిత్యాల జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం సమష్టిగా కృషి చేస్తామనీ జీవన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు, మాజీమంత్రి జీవన్ రెడ్డి, జిల్లా పరిషత్ తొలి మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, జిల్లా డీసీఎంఎస్ మాజీ అధ్యక్షులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు

పాల్వంచ: ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక)

చదువుకున్న పాఠశాలపై ఉన్న మమకారంతో పూర్వ విద్యార్థులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఆదర్శంగా నిలిచారు. పాల్వంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025--26 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థులు (1984--85 పదో తరగతి బ్యాచ్) నగదు ప్రోత్సాహక బహుమతులు అందించారు. పాఠశాలలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధానోపాధ్యాయురాలి చేతుల మీదుగా ప్రథమ బహుమతి ఒకరికి, ద్వితీయ బహుమతి ఒకరికి, తృతీయ బహుమతులు ఇద్దరికి చొప్పున మొత్తం రూ.12 వేల నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.




ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తాము చదువుకున్న పాఠశాలపై ఉన్న మమకారంతో గత సంవత్సరం తమ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల నుంచి విరాళాలు సేకరించినట్లు తెలిపారు. అందరి ఆమోదంతో పూర్వ విద్యార్థులు ప్రతిమ, కేటీపీఎస్ ఉద్యోగి ఎస్. వెంకటేశ్వర్లు పేర్లపై తెలంగాణ వికాస్ బ్యాంకులో రూ.1.60 లక్షలను స్థిర డిపాజిట్ చేసినట్లు చెప్పారు. ఈ డిపాజిట్ ద్వారా వచ్చే వడ్డీతో ప్రతి సంవత్సరం పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆగస్టు 15న ఇదేవిధంగా నగదు ప్రోత్సాహకాలు అందించనున్నట్లు తెలిపారు. పూర్వ విద్యార్థుల సేవలను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రవీందర్, అలీమ్ బాబా, దేవేందర్, ఎస్. వెంకటేశ్వర్లు, రామారావు, గురు బ్రహ్మాచారి, అశోక్, సుధాకర్, ప్రతిమ, అరుణ తదితరులు పాల్గొన్నారు. కోసమెరుపు: తాను చదువుకున్న ఇదే పాఠశాలలో ప్రతిమ ప్రస్తుతం ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తుండటం విశేషం.

# చెడు అలవాట్లు, వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

**- బూరం అభినవ్ ప్రధానాచార్యుడు**

**-రాజగోపాలపేట పాలిటెక్నిక్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

నంగునూరు, ఆగస్టు 15(తెలంగాణ పత్రిక):

దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన పోరాటాలు, మరెందరో త్యాగధనుల ప్రాణత్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు బూరం అభినవ్ అన్నారు. రాజగోపాలపేటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యుడు బూరం అభినవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని చెప్పారు. విద్యార్థుల ప్రథమ కర్తవ్యం విద్యను



శ్రద్ధగా అభ్యసించడమేనని పేర్కొన్నారు. క్రమశిక్షణతో విద్యను పూర్తి చేయాలని కోరారు. సమాజానికి, దేశానికి సేవ చేసే బాధ్యతాయుతమైన భావి పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత కాలంలో టీనేజ్ యువత చెడు అలవాట్లు, వివిధ రకాల వ్యసనాలకు బానిసలై తమ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చెప్పారు. సత్ప్రవర్తనతో మెలగాలని తెలిపారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. దేశ స్వాతంత్ర్యాన్ని




సాధించిన మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు సయ్యద్ షాహెబాజ్, పాతూరి శ్రీనివాసరెడ్డి, వై.రాజు, అధ్యాపకులు సంతోష్, రాజమౌళి, కిషోర్, నవీన్, కవిత, వైదేహి, లైబ్రేరియన్ మధుబాబు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ వీఓఏగా పిడిశెట్టి దేవిక



నంగునూరు, ఆగస్టు 15(తెలంగాణ పత్రిక):

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిద్దిపేట కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఇందులో నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన ఐకేపీ వీఓఏ పిడిశెట్టి దేవిక ఉత్తమ వీఓఏగా ఎంపికై కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా దేవిక మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ప్రతిభా పురస్కారం అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. ఇకముందు కూడా అక్కెనపల్లి గ్రామంలో ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, ప్రతి కార్యక్రమంలో గ్రామాన్ని ముందువరుసలో నిలిపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# ఉత్తమ వైద్య సేవలకు ప్రశంస పత్రాల అందజేత



ముధోల్:15ఆగస్టు(తెలంగాణ పత్రిక)

ఉత్తమ వైద్య సేవలందించిన ముధోల్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రశంస పత్రాలను అందుకున్నారు. శనివా రం నిర్మల్ జిల్లా కేంద్రంలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేతులమీదుగా ఉత్తమ వైద్య సేవలకు గాను డాక్టర్ మల్లికార్జున్, హెడ్ నర్సు సరోజ, హెల్త్ ఇన్స్పెక్టర్ లక్ష్మీలకు ప్రశంస పత్రాలను అందుకున్నారు. ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఎనలేని వైద్య సేవలను అందించి నందుకు గుర్తించి ప్రశంస పత్రాలను పొందినట్లు తెలిపారు.ఈ సందర్భం గా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్, వైద్య సిబ్బంది సంతోషాన్ని వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలి

**-కోరెం సింగిల్ విండో చైర్మన్ వన్నెల మమత రమణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15, తెలంగాణ పత్రిక

కోరెం సింగిల్ విండో చైర్మన్‌గా వన్నెల మమత రమణారెడ్డి, డైరెక్టర్లు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చైర్మన్, డైరెక్టర్లను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, సింగిల్ విండో ద్వారా రైతులకు అందుతున్న సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. రైతులకు అవసరమైన రుణాలు, ఎరువులు, విత్తనాలు తదితర సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని చైర్మన్, డైరెక్టర్లకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన సువీన్ యాదవ్, సర్పంచ్ జంగం అంజయ్య, ఉపసర్పంచ్‌లు కందుల గంగారెడ్డి, గుడిసెల తిరుపతి, నాయకులు నాగుల వంశీ, కొలుపుల ప్రవీణ్, గంగాధర లక్ష్మణ్, మడ్లపల్లి గంగయ్య, అమ్మిగల్ల గోపాల్, సత్యనారాయణ రెడ్డి, ఏండి బాబు, మంద వెంకటేష్, శేఖర్ రెడ్డి, కరుణాకర్, నేరెళ్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సేవా సంఘం ఇందిరమ్మ అర్బన్ కాలనీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**జగిత్యాల ప్రతినిధి, ఆగష్టు 15, (తెలంగాణ పత్రిక ):**
ఇందిరమ్మ అర్బన్ కాలనీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పద్మశాలి సేవా సంఘం అర్బన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘం కార్యాలయం వద్ద జాతీయ జెండా పతాకావిష్కరణ చేసి వందనం చేశారు. ఇందిరమ్మ, డబుల్ బెడ్‌రూమ్ కాలనీల పద్మశాలి కులబాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు భోగ నాగభూషణం మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయులందరినీ స్మరించుకుంటూ ప్రతి ఒక్కరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పద్మశాలి సేవా సంఘం మరింత ఉత్సాహంగా ముందుకు సాగుతోందని అన్నారు. ముఖ్యంగా బోనాల జాతరను ఎలాంటి ఆటంకాలు లేకుండా ఘనంగా నిర్వహించామని తెలిపారు. సంఘం గురించి ప్రజలకు తెలిసేలా మూడు చోట్ల బోర్డులు ఏర్పాటు చేశామని, ఎన్నో రోజులుగా రంగులు లేకుండా ఉన్న పోచమ్మ తల్లి ఆలయానికి సంఘం తరపున రంగులు వేయించామని చెప్పారు. ఇవన్నీ సభ్యుల సహకారంతోనే సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. సంఘ సభ్యులు ఎవరైనా మరణించిన సందర్భంలో వారి కుటుంబాలకు సాధ్యమైనంత ఆర్థిక సహాయం అందించామని, ఇకపై కూడా సభ్యుల కష్టసుఖాల్లో సంఘం అండగా నిలవాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. చిన్నచిన్న అభిప్రాయ భేదాలను పక్కన పెట్టి సభ్యులందరూ ఐక్యంగా పనిచేయాలని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి పద్మశాలి సేవా సంఘాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శంకరయ్య, ఉపాధ్యక్షుడు కోమాకుల రమేష్, ప్రధాన కార్యదర్శి మ్యానపూరి రవి, కోశాధికారి తాటిపాముల శ్రావణ్ కుమార్, డైరెక్టర్ ఉషాకోలా గంగాధర్, మచ్చ ప్రేమ్ సాగర్, తుమ్మ శ్రీను, శ్రీనివాస్, సభ్యులు, ఇందిరమ్మ మరియు డబుల్ బెడ్‌రూమ్ కాలనీల పద్మశాలి కులబాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోటగిరిలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండాలు



**కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 15.**
కోటగిరి మండల కేంద్రంలోని తహసీల్దార్ మండల ప్రజా పరిషత్, మండల సమైక్య భవనం, రైతు వేదిక, వ్యవసాయ మార్కెట్ కమిటీ, గ్రామ పంచాయితీ కార్యాలయాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక సహకార సంఘ కార్యాలయాల్లో ప్రవేట్ పాఠశాలలో కస్తూర్బా గాంధీ మైనార్టీ గురుకుల పాఠశాలలో వివిధ పార్టీల కార్యాలయాల్లో ఘనంగా మువ్వెన్నెల జెండాలను ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీలకు చెందిన అధ్యక్షులు ఆవిష్కరించారు. అనంతరం వందేమాతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ప్రజా ప్రతినిధులు అధికారులు ఒకరినొకరు 80వ. స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలు అధికారులు మాట్లాడుతూ..... స్వాతంత్ర సమరయోధులకు త్యాగాలను స్మరించుకున్నారు. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలను జాతీయ నాయకుల వేషధారణలో ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్ హుస్సేన్ బిజెపి అధ్యక్షులు వేముల నవీన్ పోల విట్టల్ రావు గుప్తా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోరే కిషన్ తెల్ల రవికుమార్ జుబేర్ గాండ్ల శ్రీనివాస్ పుల్లెల మోహన్ రావు అధికారులు.... తహసిల్దార్ గంగాధర్ ఎంపీడీవో విష్ణు ఏపీఎం భాస్కర్ ఏఎంసీ కార్యదర్శి శ్రీనివాస్ వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాందేళ్ళ శ్రీనివాస్ మహమ్మద్ ఖాలిక్ విద్యార్థులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# నంగునూరులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






**నంగునూరు, ఆగష్టు 15(తెలంగాణ పత్రిక):**
సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామీణ సంస్థలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు.
నంగునూరులో సర్పంచి సనాదుల బాలపోచయ్య, ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, వైద్యాధికారి ప్రవీణ్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, జూనియర్ కళాశాల ప్రధానాచార్యుడు శివకోటి, మండల తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మండల పరిషత్తు ప్రత్యేకాధికారి శివరంజని తదితరులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ రజిత, ప్రాథమిక పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు పయ్యావుల జయపాల్ యాదవ్, పద్మావతి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లు తోట పద్మ, గాజర్ల ఇందిర, రాగుల రాజ మల్లవ్వ, సుద్దాల లక్ష్మి, బడే విమల, దేవులపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. వివిధ పార్టీల కార్యాలయాల వద్ద ఆయా పార్టీల అధ్యక్షులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. వివిధ కుల సంఘాలు, భవన నిర్మాణ కార్మిక సంఘం, హమాలీ సంఘం, ఆటో కార్మిక సంఘాల అధ్యక్షులు కూడా జాతీయ పతాకాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, కార్మిక సంఘాల నాయకులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పాటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.







# కార్పొరేట్ శక్తుల చేతుల్లో బందీ అవుతున్న దేశం

-దశాబ్దాలు గడుస్తున్నా పేదలకు అందని స్వాతంత్ర్య ఫలాలు
-కేంద్ర విధానాలతో పెరుగుతున్న పేదరికం, నిరుద్యోగం, అసమానతలు
-అమరుల ఆశయ సాధనకు ప్రజలు ఐక్యంగా పోరాడాలి
-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం: ఆగష్టు 15 (తెలంగాణ పత్రిక)**
ఎందరో మహనీయుల త్యాగాలతో సాధించుకున్న దేశం నేడు కార్పొరేట్ శక్తుల చేతుల్లో బందీ అవుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కొత్తగూడెం పట్టణంతో పాటు చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల పరిధిలో 102 కేంద్రాల్లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, సీపీఐ కార్యాలయం, గ్రామపంచాయతీ భవనాలు, కార్మిక అడ్డాలు, బస్తీ



కూడళ్లలో కూనంనేని సాంబశివరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య పోరాట అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా దాని ఫలాలు నేటికీ అట్టడుగు, పేద వర్గాలకు పూర్తిస్థాయిలో అందకపోవడం బాధాకరమన్నారు. కేంద్ర పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, విభజన విధానాల కారణంగా దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు మరింత పెరుగుతున్నాయని విమర్శించారు. దేశ సంపద కొద్దిమంది బడా కార్పొరేట్ల చేతుల్లో కేంద్రీకృతమవుతుండగా.. శ్రమజీవులు, సామాన్య ప్రజలు మాత్రం నిత్యం బతుకుపోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తూ ప్రజల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలు, ప్రజాస్వామ్యం, లౌకికత్వాన్ని పరిరక్షించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. స్వాతంత్ర్య పోరాట యోధుల ఆశయాలను సాకారం చేయడంతో పాటు సమసమాజ స్థాపన, పేదల హక్కుల సాధన కోసం ప్రజలంతా ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, గెద్దాడు నగేష్, కె. రత్నకుమారి, యాంద్ర మహేష్, నాయకులు ఎం.డి. యూసుఫ్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, నేరెళ్ల శ్రీనివాస్, కార్పొరేటర్లు మునిగడప పద్మ, బండి నర్సింహా, పి. ధనలక్ష్మి, పడాల ఆకాంక్ష, నామా కీర్తి, మంద నాగలక్ష్మి, పట్టణ నాయకులు కె. ధర్మరాజు, జలీల్, షహీన్, కైసర్, నాగరాజు, అస్మత్, భవాని తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పదివేల నగదు అందజేత

**మాడుగుల పల్లి// నల్గొండ//ఆగస్టు 15:**
**(తెలంగాణ పత్రిక):-**
మాడ్గులపల్లి మండలం చెరువుపల్లి ఉన్నత పాఠశాలలో నేడు జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో చెరువపల్లి గ్రామనికి చెందిన గడ్డం కరుణాకర్ రెడ్డి తండ్రి సుధాకర్ రెడ్డి 5000 రూపాయలు మరియు కట్టా లింగారెడ్డి, రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ 5000 రూపాయలు... పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ముగ్గురు విద్యార్థులకు మొత్తం 10000 రూపాయలు సదరు విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేయడం జరిగింది. వారు ఇచ్చిన ఈ నగదు ప్రోత్సాహకం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగంగా ఉండి వారిని చదువులలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి వారి యొక్క కృషి ఎంతగానో ఉంది అనడంలో ఎటువంటి సందేహం



లేదు. మీరిచ్చిన ఈ చేయుతకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143